


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్




సంపుటి : 14 సంచిక :72 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 12-03-2026 పేజీలు :12 వెల :03/-


## లక్ష్యం 2047: స్వర్ణాంధ్ర సాకారానికి సీఎం చంద్రబాబు 10 సూత్రాల రోడ్‌మ్యాప్!

**అమూల్ తరహాలో 'స్వయం' బ్రాండ్.. 28 జిల్లాల్లో హెలిపోర్టులు. ప్రతి పేదవాడిని కోటీశ్వరుడిని చేయడమే ధ్యేయం । 6వ జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి దిశానిర్దేశం**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిని పరుగులు తీయిస్తూ, 2047 నాటికి రాష్ట్రాన్ని ప్రపంచపటంలో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన కార్యాచరణను ప్రకటించారు. అమరావతిలో జరిగిన 6వ జిల్లాల కలెక్టర్ల సమావేశంలో 'స్వర్ణాంధ్రఏ2047' పది సూత్రాలపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. విద్యుత్ సంస్కరణల నుంచి డ్వాక్రా మహిళల సాధికారత వరకు, ఏఐ టెక్నాలజీ నుంచి లాజిస్టిక్స్ అభివృద్ధి వరకు ప్రతి అంశంలోనూ 'పర్ఫెక్షన్' ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు.


వివరాలు 6 లో ......


## ముఖేష్ అంబానీతో ట్రంప్ భారీ ఒప్పందం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీస్ భాగస్వామిగా ఉంది. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందంగా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన ఒక దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ ఈ రిఫైనరీను అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. బిలియన్ డాలర్ల ఒప్పందాలు.. ముఖేష్ అంబానీ నేతృత్వంలోని భారతీయ అతిపెద్ద ప్రైవేట్ ఇంధన సంస్థను ప్రత్యేకంగా పోస్టులో ప్రశంసించారు.భారతదేశంలోని మా భాగస్వాములు, రిలయన్స్‌కు ధన్యవాదాలని ట్రంప్ పేర్కొన్నారు. అలాగే అమెరికా ఫస్ట్ అజెండా క్రింద.. పర్మిట్లను సులభతరం చేయడం, పన్నులను తగ్గించడం వల్ల బిలియన్ డాలర్ల ఒప్పందాలు సాధ్యమయ్యాయని ట్రంప్ వివరించారు. టెక్సాస్‌లో కొత్త శుద్ధి కర్మాగారం ద్వారా యుఎస్ మార్కెట్లకు ఇంధన సరఫరా పెరుగుతుంది. జాతీయ భద్రత బలోపేతం అవుతుంది. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన రిఫైనరీగా నిలుస్తుంది. దీని ద్వారా వేలాది ఉద్యోగాలు, ఆర్థిక వృద్ధి, అంతర్జాతీయ ఎగుమతులకు శక్తి కల్పిస్తుందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రకటనకు నేపథ్యంగా.. ఇంధన ధరల పెరుగుదల, ఇరాన్ యుద్ధ ఉద్రిక్తతలు, హార్ముజ్ జలసంధి మూసివేత వంటి అంతర్జాతీయ పరిస్థితులు ఉన్నాయి. అమెరికా ప్రభుత్వం, వినియోగదారుల ధరలను స్థిరంగా ఉంచడానికి, కీలక వాణిజ్య ట్యాంకర్లకు సైనిక రక్షణ, ఎమర్జెన్సీ రిజర్వులు విడుదల వంటి చర్యలను పరిశీలిస్తోంది.

## తెలంగాణ గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం



హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేత ప్రమాణం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా ప్రముఖుల హాజరు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా పదవీ స్వీకార ప్రమాణం చేశారు. హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో నిర్వహించిన ఘన కార్యక్రమంలో ఆయన గవర్నర్ పదవిని స్వీకరించారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి శివ ప్రతాప్ శుక్లాను ఆహ్వానిస్తూ స్వాగతం పలికారు.

## ఏసీల ధరలకు రెక్కలు



ప్రస్తుతం ఎండలు ముందుగానే ముదురుతుండటంతో ఏసీలకు డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. దీనిని ఆసరాగా చేసుకుని తయారీ కంపెనీలు ధరలను భారీగా పెంచేశాయి. వినియోగదారులు వేసవి ఎయిర్ కండిషనింగ్ కొనుగోలు చేయాలనుకునే లోపే ఈ భారం పడటం ఆందోళన కలిగిస్తోంది. సడెన్‌గా పెరిగిన బంగారం ధర, హైదరాబాద్‌లో తులం ఎంత? ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు. ముడిసరుకులైన రాగి మరియు అల్యూమినియం ధరలు పెరగడం వల్ల తయారీ ఖర్చు అధికమైంది. విదేశీ విడిభాగాల దిగుమతి భారం, నెలకొన్న యుద్ధ వాతావరణం వల్ల సరఫరాలో ఆటంకాలు ఏర్పడి ధరల పెరుగుదలకు దారితీశాయి.

## 10 ఇరాన్ మైన్ లేయింగ్ బోట్లను లేపేసాం ట్రంప్



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరుకున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. హార్మూజ్ జలసంధి ప్రాంతంలో సముద్ర గర్భంలో మందుపాతరలు అమర్చేందుకు ప్రయత్నిస్తున్న ఇరాన్‌కు చెందిన 10 మైన్ లేయింగ్ బోట్లను అమెరికా దళాలు ధ్వంసం చేసినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ చమురు రవాణాకు అత్యంత కీలకమైన ఈ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలకు ఆటంకం కలిగించే ఏ ప్రయత్నాన్ని అయినా సహించేది లేదని ట్రంప్ హెచ్చరించారు. ముఖ్యంగా సముద్ర మార్గాలను దిగ్బంధించేందుకు ఇరాన్ చేసే ప్రయత్నాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని, మైన్స్ ఏర్పాటు చేసే షిప్లను నాశనం చేయడానికి తమ సైన్యం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

## చమురు ధరలు కూలిన రూపాయి



మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణం మరియు ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. దీని ప్రభావంతో సోమవారం ట్రేడింగ్‌లో భారత రూపాయి విలువ అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 92.33 వద్దకు చేరుకుని కనిష్ట స్థాయిని తాకింది. గత శుక్రవారం 91.74 వద్ద ముగిసిన రూపాయి, ఒక్కరోజులోనే 59 పైసలు క్షీణించడం గమనార్హం. దేశీయంగా చమురు అవసరాల కోసం మనం దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడటం వల్ల ఈ కరెన్సీ పతనం సంభవించింది. ఇది భారత ఆర్థిక వ్యవస్థపై అదనపు భారాన్ని మోపుతుందని నిపుణులు భావిస్తున్నారు. సామాన్యుడిపై ధరల భారం మరియు ద్రవ్యోల్బణం. ముడి చమురు ధర ఒక్కసారిగా 117 డాలర్లకు చేరడంతో రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే మార్కెట్లో ప్లాస్టిక్ వస్తువులు మరియు నిత్యావసరాల ధరలు పెరుగుతున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. డాలర్ బలపడటం వల్ల మనం దిగుమతి చేసుకునే ప్రతి వస్తువు ఖరీదుగా మారుతుంది, దీనివల్ల ద్రవ్యోల్బణం పెరిగి సామాన్యుడి బడ్జెట్ తలకిందులవుతుంది.

## యుద్ధ ప్రభావం దేశంపై పడుతోంది: కేటీఆర్





ఎల్పీజీ కొరతతో హోటళ్ల మూసివేతపై ఆందోళన. ప్రపంచ యుద్ధాల్లో పురుష నాయకులే ముందుంటున్నారని వ్యాఖ్య మహిళా నాయకత్వం అవసరమని కేటీఆర్ అభిప్రాయం. దేశంలో ప్రస్తుతం ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని భారత రాష్ట్ర సమితి నాయకుడు కేటీఆర్ అన్నారు. ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం ప్రభావం భారత్‌పై కూడా పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమస్యల కారణంగా హోటళ్లు మూసివేయాల్సిన పరిస్థితి వస్తోందని హోటల్ అసోసియేషన్లు చెబుతున్నాయని తెలిపారు.

## చిన్ననోట్ల కోసం ప్రత్యేక ఏటీఎంలు



సాధారణంగా మనం ఉపయోగించే ఏటీఎంలలో నగదు డ్రా చేసుకున్నప్పుడు పెద్ద కరెన్సీ నోట్లు మాత్రమే వస్తుంటాయి. ఎక్కువగా రూ.100, రూ.200, రూ.500 నోట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. చిన్న మొత్తాల లావాదేవీలకు అవసరమైన రూ.10, రూ.20, రూ.50 నోట్లు ఏటీఎంలలో లభించకపోవడం వల్ల చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు.

## తగ్గిన పసిడి ధరలు



రోజురోజుకీ పసిడి ధరలు దిగివస్తుండటంతో కొనుగోలుదారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇవాళ (మార్చి 6, శుక్రవారం) హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి.

## రాష్ట్రమంతా ఏసిబి సోదాలు




పట్టణ ప్రణాళిక విభాగంలో జరుగుతున్న అవినీతిపై అనేక ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఏపీవ్యాప్తంగా 13 మున్సిపల్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందుకు సంబంధించి టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అక్రమాలపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా తనిఖీలు చేసినట్లు తెలుస్తోంది. అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు విస్తృతంగా ఏసీబీ ప్రత్యేక బృందాలు తనిఖీలను చేపట్టాయి. విజయవాడ నగరపాలక సంస్థలో అవినీతి ఆరోపణలు, అక్రమ లావాదేవీల ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. ప్రధానంగా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, మరియు ఇంజనీరింగ్ విభాగాలపై దృష్టి సారించినట్లు సమాచారం.

# మార్చి16 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

**నంద్యాల మండలంలో 25 పరీక్షా కేంద్రాలు 5,610 మంది విద్యార్థులు హాజరు. విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మం నాయక్.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండలం చేశారు . మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించబడనున్నాయి. పరీక్షలు సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లను మండల విద్యాశాఖ అధికారులు చేపట్టినట్లు ఎంఈవో ఎస్. బ్రహ్మం నాయక్ తెలిపారు. మండల పరిధిలో మొత్తం 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో గ్రామీణ ప్రాంతంలో 5 కేంద్రాల్లో 1250 మంది విద్యార్థులు, పట్టణ ప్రాంతంలో 20 కేంద్రాల్లో 4360 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం కలిపి 5,610 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఫర్నీచర్, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. విద్యార్థులు తమ హాల్‌టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆర్టీసీ అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని నిబంధనలు పాటించాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.

# నంద్యాల జిల్లా కార్మికులకు అండ ఏ ఐ టి యు సి జెండా



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలో పనిచేస్తున్న పబ్లిక్ టాయిలెట్ సఫాయి కార్మికులకు వేతనాలు పెంచాలని యూనిఫామ్ , ఐడెంటి కార్డు మాస్కులు నాలుగు నెలలుగా పెండింగ్లో పెట్టిన జీతాలు వెంటనే ఇవ్వాలని, కార్మికులకు 16,000 వేల రూపాయలుఇవ్వాలని, నలుగురు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కార్మికుల ను శ్రమదోపిడి చేస్తు వేధిస్తున్న సులబ్ సంస్థ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, నేషనల్ కమిషన్ సర్ సఫారీ కర్మ చారి కి కంప్లైంట్ చేయగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జెడ్ పి, సి ఈ ఓ నారసారెడ్డి విచారణలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న , లేబర్ ఆఫీసర్ బషీర్ఞునిసా , ఏ ఐ టి యు సి నాయకుల ఆధ్వర్యంలో సులబ్ కాంట్రాక్టర్ ని కార్మికులను పిలిపించి విచారించి కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని, వాళ్లకి కమిషనర్ ఆదేశించిన టైమింగ్ నే అమలు చేయాలని, కార్మికులకు యూనిఫాము మాస్కులు శానిటేషన్ సంబంధించిన పరికరాలు వెంటనే ఇవ్వాలని, ప్రతినెల 10వ తారీకు లోపల వాళ్లకు జీతాలు ఇవ్వాలని, సులబ్ సంస్థ వారికి చెప్పడంతో సంస్థవారు ఒప్పుకొని వెంటనే జీతం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినది. కార్మికుల హామీలు నెరవేరడంతో వాళ్ళు సంతోషంతో ఏ ఐ టి యు సి నాయకులకు వాళ్లు ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ మాండరింగ్ మెంబర్ ఎ. చిన్నమ్మ , మహిళా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ దేవి , ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు మురళీధర్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఏ ఐ టి యు సి పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వడ్డెర గర్జన: చైర్మన్ మల్లె ఈశ్వర్ గారి సారథ్యంలో వడ్డెరల ప్రగతి నిశ్చయం







పల్లె వెలుగు శ్రీకాకుళం.

శ్రీకాకుళం నగరంలో జరిగిన వీరవడ్డే ఓబన్న వారసుల ఆత్మీయ కలయికలో చల్లా అనుదీప్ కుమార్ ఆవేశపూరిత ప్రసంగం చేశారు. ముఖ్యంగా వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ పనితీరును వారి నిబద్ధతను ప్రశంసిస్తూ జిల్లా వడ్డెరల సమస్యలపై కీలక హామీలను ఇప్పించారు. చల్లా అనుదీప్ కుమార్ ప్రసంగంలోని చైర్మన్ పై మన వడ్డెర జాతి ముద్దుబిడ్డ ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ పదవుల కోసం కాకుండా కుల బాంధవుల కన్నీళ్లు తుడవడానికి నిరంతరం శ్రమిస్తున్నారు. వారి నాయకత్వంలో వడ్డెర కార్పొరేషన్ నేడు ఒక శక్తిగా ఎదిగింది అని అనుదీప్ కుమార్ కొనియాడారు.సమస్యల పరిష్కారానికి హామీ: శ్రీకాకుళం జిల్లాలో వడ్డెరలు ఎదుర్కొంటున్న ఉపాధి నివాస మరియు సామాజిక సమస్యలను అనుదీప్ కుమార్ వేదికపైనే చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చైర్మన్ జిల్లాలోని ప్రతి వడ్డెర కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని సమస్యల పరిష్కారానికి తక్షణమే నిధులు మరియు సహకారం అందిస్తామని గట్టి హామీ ఇచ్చారు. ఈశ్వర్ వంటి సమర్థవంతమైన నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ యువత రాజకీయంగా ఎదగాలని ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని అనుదీప్ కుమార్ పిలుపునిచ్చారు. ఐక్యత మన బలం వడ్డే ఓబన్న ఆశయ సాధనే మన లక్ష్యం వడ్డెరల సంక్షేమమే మన ధ్యేయం అనే నినాదంతో అందరూ ఒక్కటిగా ఉండాలని కోరారు. మల్లె ఈశ్వర్ వడ్డెర (ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ) రమాదేవి & మహాలక్ష్మి (కార్పొరేషన్ డైరెక్టర్లు) చల్లా అనుదీప్ కుమార్ (జాతీయ బిసి సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు & అఖిల భారత వడ్డెర సంఘం యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి). ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ వడ్డెర నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 11:

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. బుధవారం ఎమ్మెల్యే స్వగ్రామమైన వేల్పనూరులో నియోజకవర్గం పరిధిలో 73 మంది లబ్ధిదారులకు 59 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులను బాధితులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా తీసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను మంజూరు చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడిగిన సత్వరమే నిధులను మంజూరు చేస్తున్నందుకు ఎమ్మెల్యే బుడ్డా కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో 73 మందికి చెక్కులు మంజూరు కాగా బండి ఆత్మకూరు మండలంలోని ఈ దఫా అధికంగా మంజూరయ్యాయి. ఏ కోడూరులో ముగ్గురికి, ఎర్రగుంట్లలో ఇద్దరికీ, పెద్దదేలాపురంలో ఇద్దరికీ, పార్లపల్లిలో ఐదు మందికి,కడమల కాలువ, బండి ఆత్మకూరు, చిన్నదేవలాపురంలో ఒక్కొక్కరికి, సంత జూటూరులోఇద్దరికీ, సింగవరంలో ముగ్గురికి, లింగాపురంలో ముగ్గురికి, భోజనంలో ముగ్గురికి చొప్పున చెక్కుల మంజూరయ్యాయి. చెక్కుల పంపిణీ



కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదములు గాయపడిన నేపాలికి 80000 రూపాయలు ఆర్థిక సహాయం





పల్లె వెలుగు నంద్యాల రూరల్.

రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన నేపాలి గూర్ఖా కు శస్త్ర చికిత్స నిమిత్తం 80 వేల రూపాయలు ఆయుష్ యోగా , భారత్ వికాస్ పరిషత్ మరియు దాతలు ఆర్థిక సహాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోయిన నేపాలి నుంచి వచ్చిసిరివెళ్ల గ్రామంలో గుర్కా వృత్తి కొనసాగిస్తున్న 33 సంవత్సరాల కృష్ణకు నంద్యాల నెరవాటి హాస్పిటల్ నందు రేపు శస్త్ర చికిత్స చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు కండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం సిరివెళ్ల గ్రామం నుండి శస్త్ర చికిత్స నిమిత్తం నన్ను కలవగా నంద్యాల ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్ కందూరి ని కలవగా సిటీ స్కాన్ చేపించి పరిశీలించగా మోకాళ్ల వద్ద కట్ అయినది అని తెలిపారు. దీనికి తప్పనిసరిగా ఆపరేషన్ చేసి నయం చేయవలసిందని కుట్టు ద్వారా నయం కాదని తెలిపారు. ఈ విషయాన్ని యోగా సభ్యులకు, భారత్ వికాస్ పరిషత్ సభ్యులకు మరియు సోషల్ మీడియాలో స్టేటస్ లో ప్రచురించగా సుమారు 120 మంది దాకా స్పందించి 70 వేల రూపాయలు అకౌంట్ లో వేశారు. అలాగే నా వంతు సహకారంగా ₹10, 116 మరియు దాతల సహకారంతో అకౌంట్లో పడిన 70 వేల రూపాయలను ఈరోజు ఎస్బిసిఐ మల్లికార్జున గుప్తా చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్బిసిఐ మల్లికార్జున గుప్త మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు నుంచి యోగాతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇప్పుడు దేశం కానీ దేశం నుంచి వచ్చిన నేపాల్ వాసి కృష్ణకు కాలు విరిగిన విషయం తెలుసుకొని కండె ఆనంద్ గురూజీ బాధ్యతలు తీసుకుని గత రెండు రోజుల నుండి ఎవరికి భారం లేకుండా కేవలం 500 రూపాయలు చెల్లిస్తే గూర్ఖా అతని వృత్తి కొనసాగించుకుంటాడని సోషల్ మీడియాలో ప్రచురించడంతో అనేకమంది స్పందించి ముందుకు వచ్చినందుకు దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ బాధితులకు నా వంతు సహకారం కూడా అందిస్తానని తెలిపి, ఇంకనూ తక్కువైన మొత్తాన్ని మిగిలినవారు వీరిని ఆదర్శంగా తీసుకుని మానవత్వంతో ముందుకు వచ్చి సహకారం అందించవలసిందిగా కోరుకుంటూ ఖండే ఆనంద్ గురూజీని అభినందించారు. ఇంకనూ సుమారు 70 వేల రూపాయలు పైన ఆపరేషన్కు మరియు మూడు నెలలకు పైగా గూర్ఖా కు పూట గడవడం కొరకు నిత్యావసర వస్తువులు ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం ఉన్నదని ఆయన అన్నారు. సహకారం అందించిన దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని తెలిపారు. ఇంకను అవసరమైన మొత్తం కొరకు స్పందించి సహకారం అందించవలసిందిగా కోరుకుంటున్నాము అని ఆనంద్ గురూజీ తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కండే శ్యాంసుందర్లాల్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం ఆనంద్ గురూజీ భారత్ వికాస్ పరిషత్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే సుమారు 12 లక్షల రూపాయలతో దాతల సహకారంతో కృత్రిమ దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు ఏర్పాటు చేయడం మరియు కుట్టు మిషన్లు సైకిళ్లు గ్రైండర్లు అందజేసిన విషయం అందరికీ తెలిసింది. ఇప్పుడు మరలా పొట్టకూటి కొరకు నేపాల్ నుండి వచ్చి సిరివెళ్ల గ్రామంలో కృష్ణ అనే యువకునికి కాలు విరగడంతో దాతలకు తెలియజేసి సుమారు 70 వేల రూపాయలు వసూలు చేయడమే కాక తన సొంత డబ్బులు 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్న కండే ఆనంద్ గురూజీని అభినందిస్తూ గుర్కా కృష్ణకు ఆపరేషన్ విజయవంతమై తన వృత్తిని చక్కగా కొనసాగించుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రధాన కార్యదర్శి కూరాకు వీరాంజనేయ ప్రసాద్ జెట్టి, వెంకటేశ్వర్లు, మంచికంటి వెంకటేశ్వర్లు, నాగేల్ల నాగరాజు, గంతి తానేష, మందుల సురేష్, ఉల్లి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం







ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని నారయణ పాఠశాలలో ఈ రోజు జరిగిన "స్టూడెంట్ లేడ్ కాన్ఫరెన్స్( విద్యార్థుల నేత్రుత్వం లోని సమావేశాలు)"యూకేజీ తరగతి విద్యార్థులు తమ నైపుణ్యలను ప్రదర్శించడం జరిగినది ఈ కార్యక్రమము ఈ రోజు మొదటి రోజు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఒకటవ తరగతి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మరియు ముఖ్య అతిథులుగా ఏజీఎం రమేష్ మరియు ఈ కిడ్స్ కోఆర్డినేటర్ జైబా విచ్చేసారు. కార్యక్రమానికి ఆదోని నారాయణ ప్రిన్సిపల్ శ్రీ లక్ష్మీ రెడ్డి అధ్యక్ష తన వహిస్తూ ఒక్కొక్క విద్యార్థి తమ యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించడమే ఈ యొక్క కార్యక్రమము ముఖ్య ఉద్దేశం అని తెలిపారు మరియు రేపటి దినము అనగా 12-03-26 కూడా ఎల్కేజీ మరియు 13-03-26 న నర్సరీ తరగతి విద్యార్థులకు స్టూడెంట్ లేడ్ కాన్ఫరెన్స్ (ఎస్ ఎల్ సి) కార్యక్రమం కొనసాగుతుంది అని అన్నారు.తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ముందు మాట్లాడటం ద్వారా విద్యార్థులు తమ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంటారని ఈ కిడ్స్ కోఆర్డినేట్ జైబా తెలిపారు. ఎస్ ఎల్ సి లు విద్యార్థులను సాధారణ పాఠ్యపుస్తకాలకు మించి ఆలోచించమని(ప్రోత్సహిస్తాయి అందువల్ల, విద్యార్థులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని, దానిని తమకు నచ్చిన సృజనాత్మక రీతిలో ప్రదర్శిస్తారని ఏజిమ్ రమేష్ తెలిపారు రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని ఉపాధ్యాయులందరూ పాల్గొనడం జరిగినది.

# దేవర కార్యక్రమంలో పాల్గొన్న ఉమాపతి నాయుడు



నాగనాతనహళ్లి దేవర కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.





ఆదోని (పల్లె వెలుగు):

ఈరోజు ఆదోని మండలం నాగనాథనహళ్లి గ్రామంలో నిర్వహించిన కొల్లాపురమ్మ అవ్వ మరియు పెద్దమ్మ అవ్వ ఊరు దేవర కార్యక్రమంలో గ్రామ పెద్దలు టిడిపి నాయకులు ఆహ్వానం మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొన్నారు. దేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను వారి గృహాలకు వెళ్లి దేవర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రంగస్వామి నాయుడు, రంగన్న, మండల అధ్యక్షులు శివప్ప, అయ్యన్న, సుబ్బారెడ్డి, చరణ్, నర్సప్ప, రామకృష్ణ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆదోని ప్రజల గుండెచప్పుడు ఆదోని జిల్లా సాధించడం



116వ రోజు కొనసాగిన ఆదోని జిల్లా సాధన దీక్ష.



ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన 116వ రోజు దీక్షకు మద్దతుగా మేము సైతం అంటూ న్యాయవాదులు దీక్షలో కూర్చున్నవారు, రామాంజనేయులు, రవికుమార్ నరసన్న వేమరెడ్డి తరుణ్ ప్రసాద్ మరియు తదితరులు కూర్చొని ఆదోని జిల్లా సాధన కోసం మేము సైతం అంటూ జిల్లా కోసం దీక్షలో కూర్చోవడం జరిగింది దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావంగా, జీవి దేశాయ్ అడ్వకేట్, కెవి బద్రీనాథ్ అడ్వకేట్, కే మల్లికార్జున అడ్వకేట్, డి నాగరాజు అడ్వకేట్, జే అక్షయ్ కుమార్ అడ్వకేట్, బీసీ నరసింహులు, హెచ్ఎం విశ్వనాథయ్య, పాల్గొని మద్దతు తెలుపుతూ వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతమైన ఆదోనిని జిల్లా చేయాలి అత్యంత వెనుకబడిన ఐదు నియోజకవర్గాలు అందులో ఆదోని 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆదోనిని జిల్లా చేయాలి ఎందుకంటే తెల్ల బంగారాన్ని విదేశాలకు ఎగుమతి చేసిన ఆదోని గతంలో సెకండ్ ముంబాయిగా పిలవబడింది బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం భౌతికంగా అన్ని అర్హతలు కలిగిన ఐదు నియోజకవర్గాలు కలిపి ఆదోని జిల్లా చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన కమిటీ నాయకులు సుజ్ఞానమ్మ,పగడాల కోదండ, బండారి హనుమంతు, వైపి నాగరాజు, సుభాష్ చంద్రబోస్, గుమ్మల బాలస్వామి, మాదాసు జగన్, సద్దాం హుస్సేన్ డి గోవిందు. నరేష్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించి, నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలి

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు నంద్యాల పట్టణంలో నిర్వహిస్తున్న 'ప్రజానిధి' సేకరణ కార్యక్రమం బుధవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు పట్టణంలోని గడప గడపకు తిరుగుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకుంటూనే పార్టీ బలోపేతం కోసం నిధుల సేకరణ చేపట్టారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు పి. మురళీధర్, నాగరాముడు నేతృత్వంలో రెండు బృందాలుగా విడిపోయి బొమ్మలసత్రం, ఏకలవ్య నగర్, సుంకులమ్మ వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. పట్టణంలో సొంతిల్లు లేని నిరుపేదలు వేల సంఖ్యలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన ప్రతి పేదవానికి 2 సెంట్ల ఇంటి స్థలం కేటాయించి, నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. వేసవి ప్రారంభం కాకముందే పలు వార్డుల్లో నీటి ఎద్దడి మొదలైందని, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి తాగునీరు అందించాలని కోరారు. డ్రైనేజీల పూడిక తీయకపోవడంతో మురుగు నిలిచి దోమల బెడద తీవ్రమైందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలే అజెండాగా సాగుతున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, నిరుపేదల పక్షాన రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు డి. శ్రీనివాసులు, లక్ష్మీదేవి, జి. హరినాథ్, సుశీలమ్మ, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

పోలీస్ స్టేషన్లో 10 ప్రశ్నాపత్రాల భద్రం



దొర్నిపాడు మార్చి 11 పల్లె వెలుగు న్యూస్

ఈనెల 16వ తేదీ సోమవారం నుండి ప్రారంభమయ్యే 10 పరీక్షలకు సర్వం సిద్ధం చేసి పదవ తరగతి పరీక్ష పత్రాలను దొర్నిపాడుపోలీస్ స్టేషన్ నందు భద్రపరిచినట్లు మండల విద్యాధికారి మనోహర్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16 తేదీ నుండి జరిగే పది పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు విద్యార్థులకు అవసరమైన బెంచీలు, కరెంటు ,తాగునీటి సౌకర్యం ,పోలీసు బందోబస్తు వైద్య సిబ్బంది ,తదితర అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు,దొర్నిపాడు జడ్పీ పాఠశాల నుండి 95 మంది విద్యార్థులు భాగ్యనగరం పాఠశాల నుండి 47 కస్తూరిబా పాఠశాల నుండి 37 మంది విద్యార్థి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన తెలిపారు, విద్యార్థులు పరీక్ష సమయానికి పరీక్షా కేంద్రంలో ఉండాలన్నారు,చీఫ్ ఆఫీసర్ రామచంద్రారెడ్డి ,డిపి ఆఫీసర్ దుర్గా మల్లేశ్వరి, దొర్రిపాడు ఇన్చార్జి హెచ్ఎం రవికుమార్ జూనియర్ అసిస్టెంట్ రఫీ తదితరులు పాల్గొనట్లు ఆయన తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ కు అగ్ర తాంబూలం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 11:

ఆపదలో ఉన్న వ్యక్తులకు ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయనిధికి అగ్ర తాంబూలం ఇచ్చి పేదలను ఆదుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన స్వగ్రామమైన వేల్పనూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను పలువురు బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి ఆత్మకూరు మండలం ఏ కోడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మధుసూదన్ రెడ్డి, లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ చౌటుపల్లి వెంకట సుధాకర్ లు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో బాధితుల పట్ల నాయకులు సరియైన రీతిలో స్పందించే వారు కాదని పేర్కొన్నారు కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సహకారంతో సత్వరమే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద బాధితులకు అండగా నిలుస్తూ బాధితులను ఆదుకుంటూ ఉన్నారని పేర్కొన్నారు. ద్వారం రమణమ్మకు కాలు ఆపరేషన్ అయినందుకు 53000 రూపాయలు, చాకలి వెంకటలక్ష్మి అనే మహిళకు మోకాలు ఆపరేషన్ చేయించుకున్నందుకు 51 వేల రూపాయలు, పలుకూరి కావ్య శ్రీ అనే మహిళ అనారోగ్యం పాలైనందుకు 23, 300 రూపాయలు చెక్కుల రూపంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారని వారు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మధుసూదన్ రెడ్డి చౌటుపల్లి వెంకట సుధాకర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పంట నమోదు సామాజిక తనిఖీ ప్రక్రియ పూర్తి





దొర్నిపాడు మార్చి 11 పల్లె వెలుగు న్యూస్

రబీ 2025-26 సీజన్ కు సంబంధించి పంట నమోదు సామాజిక ప్రక్రియపూర్తి చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని ప్రమీల తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,దొర్నిపాడు మండలం లోని అన్ని రైతు సేవ కేంద్రాలలో పంట నమోదు వివరాలు సంబంధిత రైతు సేవ కేంద్రాలలో సామాజిక తనిఖీ కొరకు ఉంచడం జరిగింది అన్నారు,ఈ వివరాలలో ఏవైనా తప్పుగా నమోదు జరిగి ఉంటే సంబంధిత రైతు సేవ కేంద్ర సిబ్బందికి అర్జీ సమర్పించి వివరాలు సరి చేసుకోవడానికి ఈ నెల 15 వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగింది. ఈ అవకాశాన్ని మండలములోని అందరూ రైతులు సద్వినియోగం చేసుకోగలరని ఆమె రైతులను కోరారు,

# దేశవ్యాప్త గ్యాస్ ధరల పెంపుపై నిరసన

## - కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



దేశవ్యాప్తంగా కోట్లాది మంది సామాన్య, మధ్యతరగతి కుటుంబాల జీవన ప్రమాణాలను గ్యాస్ ధరల పెరుగుదల అతలాకుతలం చేస్తోంది. ప్రభుత్వం చెప్పే సాకులు దేశ ప్రజల ఆకలిని తీర్చవు. "గతంలో సామాన్యుడికి అందుబాటులో ఉన్న సిలిండర్ ధరను నేడు వేయి రూపాయలు దాటించి, సబ్సిడీని నామమాత్రం చేయడం దేశ ప్రజలను వంచించడమే!" ధరల పెంపును వెంటనే రద్దు చేయాలి: పెంచిన గ్యాస్ ధరలను వెనక్కి తీసుకుని, దేశవ్యాప్తంగా పాత ధరలనే అమలు చేయాలి. సబ్సిడీ పునరుద్ధరణ: గ్యాస్ సబ్సిడీని సామాన్యుడికి ఉపయోగపడే విధంగా పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలి. అంతర్జాతీయ కారణాలను సాకుగా చూపి, దేశ ప్రజల జేబులను గుల్ల చేయడం ఆపాలి. దేశంలోని ప్రతి గడప నుంచి వస్తున్న ఈ ఆవేదనను కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి. లేనిపక్షంలో, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పోరాటాలు తప్పవని నంద్యాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు. దాసరి చింతలయ్య తెలిపారు.

# 13న అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ విడుదల

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 11 :

అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడో విడత పంపిణీ కార్యక్రమం ఈనెల 13వ తేదీన జరగనున్నది. పీఎం కిసాన్ కింద 2000 అన్నదాత సుఖీభవ కింద 4000 నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమవుతుంది. అన్నదాత సుఖీభవ 14 వేల రూపాయలు మొత్తం 20 వేల ఆర్థిక సాయం మూడు సమాన విడతల్లో అందిస్తున్నారు. పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రైతులకు సంవత్సరానికి 6000 రూపాయలు పంట పెట్టుబడి సాయం అందిస్తోంది మూడు విడుదల 2000 రూపాయలు చొప్పున ఈ సమయాన్ని అందిస్తోంది ఈ పథకం ద్వారా బండి ఆత్మకూరు మండలంలో 10466 మంది రైతులు సహాయం పొందనున్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాల లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



పల్లె వెలుగు ఆత్మకూరు.

నంద్యాల జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో 2026 నుండి 27 విద్య సంవత్సరానికి గాను ఆరవ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి గ్రూపులో చేరుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపల్ వి.శ్యామల తెలియజేశారు. ఈనెల 12వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని విద్యార్థులు ఆన్లైన్లో లో దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆన్లైన్ జిరాక్స్ పేపర్ కస్తూరిబా పాఠశాలలు అందజేయాలని తెలిపారు. ఆరవ తరగతిలో 40- సీట్లు మరియు ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి లో 40- సీట్లు ఉన్నాయని తెలిపారు. మధ్యలో బడి మానేసిన పిల్లలు, తల్లిదండ్రులు లేని పిల్లలు మరియు తల్లి గాని తండ్రి గాని లేని విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత కల్పించబడును అని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ కేజీబీవీ కళాశాల ప్రిన్సిపల్ వి.శ్యామల తెలియజేశారు.

## శానిటేషన్ వర్కర్లను కొనసాగించాలి : సిఐటియు




వివిధ ప్రభుత్వాస్పత్రుల్లోని శానిటేషన్ సిబ్బందిని 50 ఏళ్లు నిండాయనే కుంటి సాకుతో చట్ట వ్యతిరేకంగా తొలగించడాన్ని సిఐటియు రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అనంతపురం, కడప జిల్లాల్లో తమను కొనసాగించాలని కోరుతూ శానిటేషన్ వర్కర్లు చేస్తున్న నిరవధిక దీక్షలను పోలీసుల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం భగం చేయడాన్ని తప్పుబట్టింది. చట్ట ప్రకారం 58 ఏళ్ల వయసు నిండే వరకూ కార్మికులను కొనసాగించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో అవుట్‌సోర్సింగ్ కార్మికులకు 60 ఏళ్ల రిటైర్మెంటు వయసును రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. ఈ రెండూ కాకుండా 50 ఏళ్లకు తొలగించడం దుర్మార్గమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యారోగ్యశాఖలో సర్వీసు ప్రొవైడర్ ద్వారా పని చేస్తున్న శానిటేషన్ కార్మికులను కొనసాగించాలని, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సూపర్‌వైజర్లను డిగ్రీ లేదనే సాకుతో ఇప్పుడు తొలగించడం ఆపాలని డిమాండ్ చేశారు.

# ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యుల డబ్బులు వసూలు చేసి రసీదుల్లో చూపలేదన్న ఆరోపణలు

ఆనిమేటర్‌పై చర్యలు తీసుకోవాలి ఎంపీటీసీ రవి కుమార్

పోరుమామిళ్ల మార్చి 11 (పల్లె వెలుగు)

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం అక్కల్ రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని కృపానగర్‌లో ఉన్న రక్షకుని (ఎస్ హెచ్ జి ) గ్రూప్ సభ్యుల వద్ద నుండి డబ్బులు వసూలు చేసి రసీదుల్లో నమోదు చేయలేదని ఆరోపణలు వెలువడ్డాయి. ఈ విషయాన్ని అక్కల్ రెడ్డిపల్లి పంచాయతీ ఎంపీటీసీ రవి కుమార్ ఏరియా ప్రాజెక్ట్ మేనేజర్ (ఎ పి ఏం ) దృష్టికి తీసుకువచ్చారు. గ్రూప్ సభ్యుల వద్ద నుండి బ్యాంకు లోన్ రూ.10,000 మరియు శ్రీనిధి అమౌంట్ రూ.7,000 మొత్తాలను ఆనిమేటర్ ఓబ్బులేసు వసూలు చేసుకున్నారని సభ్యులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే సభ్యులు చెల్లించిన ఈ మొత్తాలను సంబంధిత రసీదుల్లో నమోదు చేయకపోవడం, ఇప్పటివరకు ఆ డబ్బులు తిరిగి ఇవ్వకపోవడం జరిగిందని సభ్యులు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. ఇది కేవలం రక్షకుని ఎస్ హెచ్ జి గ్రూప్‌కే పరిమితం కాకుండా అక్కల్ రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని ఇతర ఎస్ హెచ్ జి గ్రూపులలో కూడా ఇదే విధంగా సభ్యుల వద్ద నుండి డబ్బులు తీసుకుని రసీదుల్లో చూపించకుండా వ్యవహరిస్తున్నారనే సమాచారం అందుతోందని ఎంపీటీసీ రవి కుమార్ వెల్లడించారు. దీంతో మహిళా సంఘాల సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. కాబట్టి ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, సభ్యుల వద్ద నుండి వసూలు చేసిన మొత్తాల వివరాలను పరిశీలించి, బాధ్యులైన ఆనిమేటర్ ఓబ్బులేసు పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సభ్యుల డబ్బులు వెంటనే తిరిగి ఇవ్వేలా



చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గ్రూప్ సభ్యులకు సరైన సమాచారం ఇవ్వకుండా, మహిళా సంఘాల అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించడంలో విఫలమైన ఆనిమేటర్‌ను తొలగించి, అర్హతలున్న మహిళను నియమించి గ్రామంలోని ఎస్ హెచ్ జి గ్రూపులను అభివృద్ధి పథంలో నడిపించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ రవి కుమార్ కోరారు.

# కొత్తపల్లి, పుసులూరు, భీమవరం గ్రామాలలో గ్రామసభ







పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల మండలములోని కొత్తపల్లి, పుసులూరు మరియు భీమవరం గ్రామములలో నిర్వహించిన గ్రామ సభలలో మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు పాల్గొనటం జరిగినది. ఈ గ్రామసభల్లో రబీ కాలంలో ఈ పంటలో నమోదు చేసిన పంటల వివరాలను రైతులకు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ రబీ కాలంలో మండలంలో 12,465 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేశారని, వీటికి సంబంధించిన వివరాలను ఈ పంట ఆప్ నందు నమోదు చేయబడినవనీ తెలిపారు. పంట నమోదుకు సంబంధించిన రైతుల జాబితాను మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగిందని, రైతులు వారి పంటలకు సంబంధించిన వివరాలు చూసుకొని, ఏవైనా మార్పులు అవసరమైనచో సంబంధిత రైతు సేవా సిబ్బందికి తెలిజేసి సరి చేసుకోగలరని తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 14 వ తేదీ వరకు ఉన్నదని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వరి పొలాలా సందర్శన: మండల వ్యవసాయ అధికారి నంద్యాల కొత్తపల్లి గ్రామంలో వరి పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేయడం జరిగినది. ప్రస్తుతం వరి పంటలో కంకి నల్లి ఆశించడం జరిగిందని, దీని నివారణకు ప్రొఫినోఫోస్ 2 మి. లి లీటర్ నీటికి కలిసి పిచికారి చేసుకోవాలని, అలాగే వరి లో తాలు గింజలు తగ్గించి గింజ గట్టిపడుటకు 19:19:19 అను పోషకమును 5 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు మహేష్, బాల లింగామయ్య మరియు గ్రామ వ్యవసాయ సహాయకురాలు లలిత, సురేష్ మరియు మహేంద్ర గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ కిడ్నాప్ కేసులో 'కింగ్ పిన్' నాగిరెడ్డి గ్యాంగ్ అరెస్ట్!

సినిమా ఫక్కీలో అపహరణ.. ఖాకీల మెరుపు దాడిలో

చిక్కిన ముఠా.. ఇన్నోవా కారు, ఫోర్జరీ పత్రాలు స్వాధీనం।

పరారీలో మరో ముగ్గురు నిందితులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు జిల్లాలో భూదందాలు, సెటిల్మెంట్లే పరమావధిగా సాగుతున్న మరో అరాచక పర్వానికి పోలీసులు చెక్ పెట్టారు. అమాయక కాంట్రాక్టర్‌ను పట్టపగలే కిడ్నాప్ చేసి, ప్రాణభయంతో వణికించి, ఆస్తులు కాజేయాలని చూసిన పుల్యాల నాగిరెడ్డి అండ్ కో ఆట కట్టించారు. పక్కా స్కెచ్‌తో రంగంలోకి దిగిన కర్నూలు పోలీసులు.. కిడ్నాప్ ముఠా గుట్టు రట్టు చేసి ముగ్గురు ప్రధాన నిందితులను కటకటాల్లోకి నెట్టారు. ఏమిటా ఘాతుకం? (నేపథ్యం): నంద్యాల జిల్లా అల్లూరుకు చెందిన క్లాస్- కాంట్రాక్టర్ కుమ్మరి వెంకటస్వామిని లక్ష్యంగా చేసుకున్న ఈ ముఠా, ముందస్తు ప్రణాళికతో ఆయనను అపహరించింది. కారులో బంధించి, చావు భయాన్ని చూపి.. ఖాళీ ఈ-స్టాంప్ పేపర్లు, ప్రామిసరీ నోట్లపై బలవంతంగా సంతకాలు చేయించుకున్నారు. సంతకాలు చేయకపోతే అంతం చేస్తామంటూ బెదిరింపులకు దిగడం నగరంలో కలకలం రేపింది. ఖబద్దార్.. ఖాకీల పంజా! ఈ దౌర్జన్యంపై బాధితుడు కర్నూలు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఉక్కుపాదం మోపారు. రంగంలోకి స్పెషల్ టీమ్స్: కర్నూలు రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీల ప్రత్యక్ష పర్యవేక్షణలో నేతృత్వంలో దర్యాప్తు అధికారి జి.వి. నాగరాజు రావు తన బృందంతో వేట మొదలుపెట్టారు. మెరుపు అరెస్ట్: బుధవారం ఉదయం కర్నూలు సమీపంలో నిందితుల కదలికలను గుర్తించిన పోలీసులు, వారిని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. కటకటాల వెనక్కి చేరిన వారు: పుల్యాల నాగిరెడ్డి -పగడ్యాల (కిడ్నాప్ సూత్రధారి) మద్దేటి రెడ్డి రాఘవరెడ్డి వార్నింగ్: ఈ కేసులో సంబంధం ఉన్న మోక్షేశ్వర రెడ్డి, రాజు, డ్రైవర్ శివ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వీరి కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. స్వాధీనం చేసుకున్న సొత్తు: కిడ్నాప్



వాహనం: నేరానికి వినియోగించిన గ్రే కలర్ ఇన్నోవా కారు (21= 0786). ఫోర్జరీ పత్రాలు: బలవంతంగా సంతకాలు చేయించుకున్న మార్చి 10వ తేదీ నాటి ఇండియన్ నాన్-జుడీషియల్ ఈ-స్టాంప్ పేపర్, మరియు ప్రామిసరీ నోటు. పోలీసు బాస్ హెచ్చరిక: "సెటిల్మెంట్ల పేరుతో సామాన్యులను వేధిస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదు. బాధితులు భయం వీడి పోలీసులను ఆశ్రయించాలి. నిందితులపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశాం. పరారీలో ఉన్న వారిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తాం."

# పట్టా కావాలంటే పైసలివ్వు.. కానీ బయట ఎవరికీ చెప్పొద్దు!"

-ప్యాపిలి వీఆర్వో 'లంచం' బాగోతం.. ఆడియో రికార్డుతో రైతు సంచలనం!

పల్లె వెలుగు -ప్యాపిలి

"పని కావాలంటే పైసలు ఇచ్చుకోవాల్సిందే.. కానీ ఈ విషయం మాత్రం బయట ఎవరికీ చెప్పొద్దు" - ఇదీ ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వీఆర్వో నోటి నుంచి వచ్చిన మాట. ప్యాపిలి తహశీల్దార్ కార్యాలయంలో రైతులకు సేవ చేయాల్సిన అధికారి, తన అవినీతి బయటపడుతుందనే భయంతో రైతును నోరు మూయించే ప్రయత్నం చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. తాడిపత్రికి చెందిన రైతు బండి రంగారెడ్డికి గుడిపాడు గ్రామంలో తన తల్లి పేరు మీద ఉన్న భూమి వారసత్వంగా వచ్చింది. ఆ భూమిని తన పేరు మీదకు మార్చుకుని, పట్టాదారు పాసుబుక్ పొందడం కోసం ఆయన ప్యాపిలి తహశీల్దార్ కార్యాలయం కు వచ్చి ఈ క్రమంలో గుడిపాడు వీఆర్వో రమణారెడ్డిని రైతు సంప్రదించగా, పని పూర్తి చేయడానికి 3 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. రైతు అంత ఇచ్చుకోలేనని బతిమలాడినా అధికారి కనికరించలేదు. అయితే, లంచం అడిగిన విషయం ఎక్కడ బయటకు పొక్కుతుందోనని భయపడిన వీఆర్వో రమణారెడ్డి, సదరు రైతుతో మాట్లాడుతూ.. "నేను డబ్బులు అడిగిన విషయం ఎవరికీ చెప్పవద్దు, మనలోనే ఉండాలి" అని జాగ్రత్తలు చెప్పారు. రైతుకు తెలియకుండానే ఈ సంభాషణ అంతా వాయిస్ రికార్డ్ అవ్వడంతో వీఆర్వో అసలు రంగు బయటపడింది. ప్రభుత్వం అవినీతి రహిత పాలన అంటుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు ఇలా బహిరంగంగా లంచాలు అడుగుతూ, మళ్ళీ ఆ విషయం బయటకు చెప్పొద్దని రైతులను భయపెడుతున్నారని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి

**పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేసిన ఏ ఇ ఎస్ ఎఫ్**

పల్లె వెలుగు -ప్యాపిలి



గ్రామస్థాయి విద్యే దేశాభివృద్ధికి మొదటి మెట్టు. విద్యార్థులు భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని వక్తలు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం చిన్న పూజర్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఏ ఇ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పెన్నులు, ప్యాడ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డోన్ శ్రీ సుధా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ యోగానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: పరీక్షల సమయంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చదివే విధానంపై అవగాహన కల్పించారు. పరీక్షా హాల్లో ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా సమాధానాలు ఎలా రాయాలో వివరించారు. తల్లిదండ్రుల కలలను నిజం చేస్తూ, గ్రామానికి జిల్లాలోనే మంచి పేరు తీసుకురావాలని కోరారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల నుంచే దేశ భవిష్యత్తు మొదలవుతుందని, ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని నాయకులు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన రైటింగ్ ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామచంద్ర రెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, చిట్టి రెడ్డి, ఏ ఇ ఎస్ ఎఫ్ నాయకులు అక్రమ్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బొల్లవరంలో ఘనంగా దేవర మహోత్సవం







మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం బొల్లవరం గ్రామంలో మంగళవారం రాత్రి ప్రతిష్ఠించిన పెద్దమ్మదేవత కోసం దేవర మహోత్సవం వేడుకలను గ్రామపెద్దల కమిటీ ప్రతినిధులు ఘనంగా చేపట్టారు. బుధవారం ఉదయం నుంచి గ్రామంలో అమ్మవారికి బోనాలుమోస్తూ, ముడుపులు చెల్లించుకుంటు మొక్కులు తీర్చుకున్నారు.ఈ దేవర ఉత్సవం కోసం ప్రతి కుటుంబం బంధుమిత్రులతో, శ్రేయోభిలాషులతో వేలాది మంది ప్రజల రాకపోకలతో సందడి నెలకొంది. రాత్రి అమ్మవారిని రథపల్లకిపై గ్రామ పొలిమేర హద్దును అశేష భక్తజనం జయజయ ధ్వానాలతో దాటించారు. దేవర మహోత్సవం సందర్భంగా అమ్మవారిని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు, ఆర్ఎస్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, వైసీపీ విభాగం రాష్ట్ర పబ్లిసిటీ జనరల్ సెక్రటరీ కృష్ణారెడ్డి, రాష్ట్ర పంచాయితీరాజ్ కార్యదర్శి కొండా మధుసూదన్ రెడ్డి తోపాటు పలువురు దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, మహానంది, బండిఆత్మకూరు ఎస్సైలు ఎన్. రామ్మోహన్ రెడ్డి, జగన్మోహన్ వారి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# నకిలీ మొక్కజొన్న విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోండి





**మైకోకంపెనీ, 4065 రకం మొక్కజొన్న సాగు చేసి దిగుబడి రాక నష్టపోయిన రైతులు ఆదుకోండి.**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.**

రుద్రవరం.పల్లె వెలుగు:

రుద్రవరం మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన పోలబోయిన శ్రీనివాసులు మరియు వారి కుమారుడు పోలబోయిన వెంకటకృష్ణ గార్లు మైకో కంపెనీ కి చెందిన 4 0 6 5 నెంబర్ గల మొక్కజొన్న పంట 5 ఎకరాల్లో సాగు చేసి, దిగుబడి రాక, వంద రోజులకే పచ్చదనం కోల్పోయి ,పంట ఎండిపోయే నష్టపోయిన పొలాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి .రామచంద్రుడు మరియు సంఘం జిల్లా మండల సహాయ కార్యదర్శి పి. నరేష్ గార్లు రైతుతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు రుద్రవరం మండల వ్యవసాయ అధికారిని గారితో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మీడియాతో మాట్లాడుతూ తేదీ 17.11.2025 న రైతు పోలబోయిన శ్రీనివాసులు గారు నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల శ్రీ చక్ర ట్రేడర్స్ అనే షాపు నందు మైకో కంపెనీకి చెందిన ఎతీఎ4065 రకంనకు చెందిన నాలుగు కేజీల ప్యాకెట్ 1800 రూపాయలు చొప్పున 10 ప్యాకెట్లు 18000 రూపాయలకుకొనుగోలు చేశాడని, ఈ సందర్భంగా షాపు వాళ్ళు 130 రోజులకు ఎకరాకు 40 కింటాల వరకు దిగుబడి వస్తుందని షాప్ యజమానులు చెప్పగా నమ్మి కొనుగోలు చేసి ఐదు ఎకరాల్లో విత్తనం నాటా రని, ఒక్కొక్క ఎకరానికి 30000 చొప్పున ఒక లక్ష 50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. నేటికి విత్తనం నాటి 114 రోజులు అయిందని, వంద రోజులకే పొలం మొత్తం పచ్చదనం కోల్పోయి, తక్కువ సైజులో అక్కడక్కడ కొన్ని మాత్రమే ఖండేలువచ్చాయని, వాటికి కూడా పూర్తిగా గింజలు లేవని, ఎకరాకు రెండు లేక మూడు క్వింటాలు కూడా దిగుబడి వచ్చేలా పంట లేదన్నారు. మైకో కంపెనీకి చెందిన మొక్కజొన్న నాటిన పొలంపక్కనే,అదే రైతు అడవంటా కంపెనీ సాగు చేస్తే మంచి దిగుబడి వచ్చేలా పచ్చదనంతో పైరు ఉన్నదని,



మైక్రో పంట మాత్రం ఎండిపోతుందని, విత్తనాల లోపం వల్లనే రైతు నష్టపోతున్నారు అని అన్నారు. కావున ప్రభుత్వం వారు, మండల వ్యవసాయ అధికారులు జోక్యం చేసుకోని మొక్కజొన్న సాగు చేసిన రైతునుఆదుకోవాలని, ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారంగా రైతుకు కంపెనీ ద్వారా ఇప్పించాలని, నకిలీ విత్తనాలు షాపుల్లో విక్రయించకుండా పటిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వాలు సకాలంలో అందించకపోవడం వలనే, ప్రైవేటు వ్యాపారస్తులు ఇష్టానుసారం రైతులనుదోచుకుంటున్నారని, అందుకే ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసే బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రభుత్వాలు నకిలీ కల్తీ విత్తనాలు విక్రయించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోకపోవడం,అవసరమైన సబ్సిడీ ఎరువులు సకాలంలోఇవ్వకపోవడం, ప్రకటించిన మద్దతు ధరలు అమలు చేయకపోవడం మూలంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు.కావున ప్రభుత్వాలు సకాలంలో స్పందించి రైతాంగం నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని నకిలీ విత్తనాల బెడద నుండి రైతాంగాన్ని కాపాడాలని వారు కోరారు. అభివందనములతో, టి రామచంద్రుడు , జిల్లా కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.

# రోడ్ల నిర్మాణాలు కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి కార్యక్రమాలు

**ముగతి నుండి నాగలదిన్నె రోడ్డుకు నిధులు మంజూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు మండల టిడిపి నాయకులు**



నందవరం, పల్లె వెలుగు మార్చి11



ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో ముగతి నుంచి నాగలదిన్నె గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు మండల ప్రజల తరపున సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి తెదేపా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్,తెదేపా రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, గజేంద్ర రెడ్డి, ధన్యవాదాలు తెలిపారు.మండల కేంద్రమైన నందవరంలో మాధవరావు దేశాయ్ స్థానిక స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి మండలం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ముఖ్యంగా ముగతి నుంచి నాగలదిన్నె గ్రామం వరకు రోడ్డు మాజీ మంత్రి కీర్తిశేషులు బీవీ మోహన్ రెడ్డి ఆశయమని,అప్పట్లో ఈ రోడ్డు కోసం ఆయన ప్రతిపాదనలు పంపి అనుమతులు తీసుకురావడం జరిగిందని,తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు రోడ్డు నిర్మాణాలపై నిర్లక్ష్యం వహించాయి. మళ్లీ 2014 సం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి 6 కోట్ల నిధులతో మంజూరు చేపించారని,కార్యరూపం దాల్చే సమయానికి తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోవడం జరిగిందని,వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రమంతా రోడ్ల నిర్మాణాలపై నిర్లక్ష్యం వహించి అభివృద్ధి నోచుకోక రోడ్లన్నీ గుంతల మయంగా మారాయి.2024లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఈ రోడ్డు నిర్మాణంపై ఎమ్మెల్యే బీవీ దృష్టి సారించి,ఆంధ్ర తెలంగాణ సరిహద్దుల కలిపే బ్రిడ్జి ఏర్పాటు అయిన తర్వాత ఆంధ్ర నుంచి తెలంగాణకు అనుసంధానం ఏర్పడింది. ఎమ్మిగనూరు పర్యటనకు ముఖ్యమంత్రి వచ్చినప్పుడు ఈ రోడ్డుకు ఎండార్స్మెంట్ చేయడం జరిగింది.మరలా ఈ రోడ్డు నిర్మాణంపై అమరావతిలో ఎమ్మెల్యే బీవీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరయ్యాయని,త్వరలో టెండర్లు పిలుస్తారని తెలిపారు.నందవరం గ్రామ ఊరి లోపల మీదుగానే రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు.త్వరలోనే నందవరం మండల ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను ప్రజలకు నెరవేర్చి ప్రభుత్వం సూపర్ హిట్ అనిపించుకుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వడ్డగిరి నరసింహులు,చాకలి మల్లికార్జున,చాకలి వెంకటేష్,శ్రీనివాసులు,ముగతి కడబూరి పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

**సమతా సైనిక్ దళ్**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 11




ప్రశ్నించిన పాపానికి కేసులకు బలైన వందలాది మంది దళితులు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినా ఈ విషయం పై స్పందించకపోవడం బాధాకరం. ఎమ్మిగనూరు నియోజకవర్గం లో సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో రంగయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం చేస్తున్నా అరాచకాలను తప్పిదలను మోసాలను ప్రశ్నించిన వేలమంది పై వైసీపీ ప్రభుత్వం అక్రమకేసులను పెట్టిందని ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినా ఈ విషయం పై ఆలోచించకపోవడం బాధాకరం అని రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులలో ముఖ్యం గా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల దళితులే ఎక్కువగా ఉండటమే కాక ఇప్పటికి చేయని నేరానికి వేలమంది మా బీసీ బిడ్డలు జైళ్లలో మగ్గుతున్నారని అంతేకాకుండా కొంతమంది అట్టాడగు వర్గాల దళితులపై రౌడీ షీట్లు ఓపెన్ చేయడం చాలా దుర్మార్గం అని తెలిపారు. వారిపై షీట్లు ఉన్న వారి పిల్లల ఉన్నత చదువులకు ఉద్యోగాలకు భవిష్యత్ కు చాలా ప్రమాదకరం గా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానాలను ఆశ్రయించే ఆర్థిక స్తొమత లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల లో ఈ విషయం పై సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో సీఎం ద్రుష్టి కి నివేదిక ఇచ్చాము అని అయినా ఇప్పటివరకు స్పందన లేదు అని రాష్ట్ర వ్యాప్తంగా వారి వారి నియోజకవర్గం లలో శాసన సభ్యులు ఈ విషయం పై అధిష్టానంన్ని హెచ్చరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో ప్రత్యక్ష పోరాటం కి సమతా సైనిక్ దళ్ సిద్ధం అవుతుంది అని హెచ్చరించారు.కార్యక్రమం లో సమతా సైనికులు పాల్గొన్నారు.

# సులోచనమ్మ మృతి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



కాశి నాయన మార్చి 11 (పల్లె వెలుగు)

బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మండల పార్టీ అధ్యక్షుడు మురికూటి రాజా రెడ్డి ధర్మపత్ని సులోచనమ్మ అకస్మాత్తుగా మరణింఅచడం తీవ్ర విషాదానికి గురిచేసింది. విషయం తెలుసుకున్న వెంటనే మాజీ శాసనసభ్యురాలు కే. విజయమ్మతో కలిసి నాయకులు వడ్డమాను గ్రామంలోని వారి నివాసానికి చేరుకుని సులోచనమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాజా రెడ్డి మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మరియు మండల స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతురాలికి శ్రద్ధాంజలి ఘటించారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభంగా నిర్వహిస్తున్నాము టిటిడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుమతి

ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 11:

ఒంటిమిట్టలోని పవిత్రక్షేత్రమైన శ్రీ కోదండరామస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు ఈ నెల మార్చి 26వ తేదీ నుండి వైభవంగా ప్రారంభంకానున్న నేపథ్యంలో, భక్తుల హృదయాలను పరవశింపజేసేలా విద్యుత్ అలంకరణలను టిటిడి అత్యంత వైభవంగా చేపట్టింది.వెన్నెలకన్నా వెలుగొందే దీప కాంతులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక ఆనందాన్ని ప్రసరింపజేయనున్నాయి. ఒంటిమిట్ట ఆలయం పరిసరాలు, టిటిడి భవనం, వాహన మండపం, ప్రధాన కూడళ్లు, అలాగే ఒంటిమిట్ట నుండి మాధవవరం వరకు ఏర్పాటు చేస్తున్న అద్భుత విద్యుత్ అలంకరణలు భక్తులను మంత్ర ముగ్ధులను చేయనున్నాయి. పండుగ వాతావరణాన్ని మరింత మధురంగా మార్చుతూ బ్రహ్మోత్సవాల వైభవాన్ని



కొత్త ఎత్తులకు చేర్చేలా ఈ ఏర్పాట్లు సాగుతున్నాయి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుమతి గారు అన్నారు. ప్రత్యేక ఆకర్షణగా కల్యాణ వేదిక ఏప్రిల్ 01న జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంను వీక్షించేందుకు వేలాది భక్తులు తరలి రానున్న నేపథ్యంలో, వారి సౌకర్యార్థం కల్యాణ వేదిక పరిసరాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతం మరియు ఆలయ పరిసరాల్లో 23 ఎల్.ఈ.డి వీడియో డిస్ప్లే



బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా భక్తులు ఎక్కడి నుంచైనా శ్రీ సీతారాముల దివ్య కల్యాణాన్ని కనులారా వీక్షిస్తూ భక్తి పరవశంలో తేలియాడేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ సుమతి గారు, నాగరాజు,రాజు అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# లక్ష్యం 2047: స్వర్ణాంధ్ర సాకారానికి సీఎం చంద్రబాబు 10 సూత్రాల రోడ్‌మ్యాప్!

మొదటి పేజీ తరువాయి

డ్వాక్రా మహిళలకు 'స్వయం' బ్రాండ్: గ్లోబల్ మార్కెట్టే లక్ష్యం. డ్వాక్రా ఉత్పత్తుల మార్కెటింగ్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని సీఎం పిలుపునిచ్చారు. అమూల్ తరహాలో ప్రస్థానం: గుజరాత్ 'అమూల్' డైరీ ఏ విధంగా ప్రపంచస్థాయి బ్రాండ్‌గా ఎదిగిందో, ఏపీలోని డ్వాక్రా ఉత్పత్తులు 'స్వయం' బ్రాండ్ పేరుతో అంతర్జాతీయ స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. బిలియన్ డాలర్ల క్రెడిబిలిటీ: డ్వాక్రా మహిళలకు ఉన్న విశ్వసనీయత మరే సంస్థకూ లేదని, వారి ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్, సర్టిఫికేషన్ ఇస్తే అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. 28 జిల్లాల్లో 28 విభిన్న బ్రాండ్లను ప్రోత్సహించి జిల్లాల మధ్య పోటీని పెంచాలన్నారు. విద్యుత్ ఛార్జీల తగ్గింపు దిశగా అడుగులు దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీలు తగ్గించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని సీఎం వెల్లడించారు. పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించాలని సూచించారు. నైపుణ్య ఆంధ్ర: యువతకు ఉపాధి కల్పన ఏఐ అగ్రానమిస్ట్ & ఏఐ డాక్టర్: భవిష్యత్తు సాంకేతికతను సామాన్యుడికి చేరవేయడంలో భాగంగా ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఏర్పాటు: గతంలో తాను (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్) తెచ్చానని, ఇప్పుడు వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించేందుకు (ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్) ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. కౌశలం పోర్టల్: నైపుణ్యం కలిగిన యువతను కంపెనీలతో అనుసంధానించేందుకు పోర్టల్‌ను సమర్థవంతంగా వాడుకోవాలన్నారు. ఇప్పటికే 1.46 లక్షల మందికి ఉపాధి కల్పించినట్లు వివరించారు. జిల్లాల్లో హెలిపోర్టులు.. రవాణాలో విప్లవం. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో తలా 5 ఎకరాల్లో హెలిపోర్టులు ఏర్పాటు చేయాలని, దీనికి కేంద్ర నిధులు అందుబాటులో ఉన్నాయని సీఎం వెల్లడించారు. అలాగే, ఇచ్ఛాపురం నుంచి చెన్నై వరకు 4 లైన్ల మార్గం, రైల్వే స్టేషన్ల ఆధునీకరణ ద్వారా లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దుతామన్నారు. ప్రభుత్వ కార్యదర్శుల ప్రెజెంటేషన్లలోని ముఖ్యాంశాలు: ఫ్యామిలీ కార్డ్: త్వరలోనే ప్రతి కుటుంబానికి 'ఫ్యామిలీ కార్డ్' అందుబాటులోకి తెస్తామని, దీని ద్వారా పేదరికాన్ని నిర్మూలించే 'జీరో పావర్టీ మిషన్' అమలు చేస్తామని ప్రణాళికా శాఖ తెలిపింది. జనాభా నిర్వహణ:



రాష్ట్రంలో ఫెర్టిలిటీ రేటు 1.5కి పడిపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, జనాభా సమతుల్యత కోసం 'సంజీవని' కార్యక్రమం ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. నీటి భద్రత: రాష్ట్రంలోని 38,628 మైనర్ ఇరిగేషన్ చెరువులను 100% నింపి, భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యమని జలవనరుల శాఖ వెల్లడించింది. సీఎం సందేశం: "మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు సమన్వయంతో పని చేయాలి. అభివృద్ధి ఫలాలు ఇంటింటికీ చేరాలి. స్వర్ణాంధ్ర అనేది కేవలం నినాదం కాదు.. అది మన భవిష్యత్తు."

# శాంతివనం వద్ద తృటిలో తప్పిన ఆర్టీసీ బస్సు ప్రమాదం




పోరుమామిళ్ల మార్చి 11 (పల్లె వెలుగు)

:కడపవిజయవాడ ప్రధాన రహదారిపై తృటిలో భారీ ప్రమాదం తప్పింది. కొమరోలు నుండి పోరుమామిళ్ల రూట్లో శాంతివనం సమీపంలో విజయవాడ నుండి కడప వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు అకస్మాత్తుగా అదుపుతప్పి రోడ్డుపక్కకు ఒరిగిపోయింది. ఈ ఘటన తాజాగా చోటుచేసుకుంది. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి గాయాలు జరగలేదని సమాచారం. ఈ ఘటనపై కొందరు ప్రయాణికులు డ్రైవర్ నిద్రమత్తులో ఉన్నట్లు ఆరోపణలు చేశారు. అయితే డ్రైవర్‌ను వివరణ కోరగా, స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో బస్సు సైడ్‌కు వెళ్లిపోయిందని తెలిపారు. సైడ్‌కు వెళ్లే సమయంలో రహదారి పక్కన ఉన్న రెండు ఇనుప సిగ్నల్ బోర్డులను ఢీకొట్టడంతో స్టీరింగ్ రాడ్ విరిగి ఉండవచ్చని సమాచారం. ఈ ఘటనతో కొంతసేపు ఆ మార్గంలో వాహనాలు జాగ్రత్తగా ప్రయాణించాయి. పెను ప్రమాదం తృటిలో తప్పినట్లు స్థానికులు చెబుతున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# చట్టాలపై అవగాహన.. యువతకు రక్షణ కవచం!

**కె.వి.ఆర్ మహిళా కళాశాలలో 'సఖి' ఆధ్వర్యంలో చైతన్య సదస్సు పోక్సో, గృహహింస చట్టాలపై విద్యార్థినులకు వివరణ। అపాయంలో ఉంటే '181' కి పిలుపునివ్వండి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నేటి సమాజంలో మహిళలు, బాలికలు తమ హక్కులను గుర్తించినప్పుడే వేధింపుల నుంచి స్వేచ్ఛ పొందుతారని జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారిణి పి.విజయ పేర్కొన్నారు. ఆమె ఆదేశాల మేరకు బుధవారం కర్నూలులోని కె.వి.ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో 'సఖి' వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో "రైట్ జస్టిస్ యాక్షన్ ఫర్ ఆల్ విమెన్ అండ్ గర్ల్స్" (మహిళలు, బాలికలందరికీ న్యాయం - కార్యాచరణ) అనే అంశంపై విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. హక్కుల ఆయుధాలు.. కఠిన చట్టాలు సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న సఖి సెంటర్ న్యాయవాది డి.శిల్ప మాట్లాడుతూ, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం రూపొందించిన చట్టాలను వివరించారు: పోక్సో చట్టం-2012: మైనర్లపై జరిగే లైంగిక వేధింపుల నిరోధానికి ఈ



చట్టం ఎంతో శక్తివంతమైనదని, నేరస్థులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహ నిరోధ చట్టం-2006: చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం నేరమని, ఇది బాలికల భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తుందని తెలిపారు. గృహ హింస నిరోధ చట్టం-2005: ఇంట్లో వేధింపులకు గురయ్యే మహిళలకు ఈ చట్టం ద్వారా లభించే రక్షణ, జరిమానాల గురించి అవగాహన కల్పించారు. అందుబాటులో సేవలు.. ఆపదలో అండ సఖి పీఎఫ్‌వో జి.లలితమ్మ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న మహిళలు తక్షణమే పోలీసు సేవల సహాయం ఎలా పొందాలో వివరించారు. కౌన్సిలర్ సునీత మాట్లాడుతూ, మహిళల కోసం ప్రత్యేకంగా ఉన్న



హెల్ప్‌లైన్ నంబర్ 181 గురించి వివరిస్తూ, సఖి సెంటర్ ద్వారా బాధితులకు అందే వైద్య, న్యాయ, కౌన్సెలింగ్ సేవలపై సమాచారం అందించారు. మెడికల్ సిబ్బంది రేష్మ విద్యార్థినులకు వ్యక్తిగత ఆరోగ్యం, పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. వెంకటరెడ్డి, డిప్యూటీ వార్డెన్ జయలక్ష్మి, కళాశాల అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. చట్టాలపై అవగాహన ఉంటేనే అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం వస్తుందని వక్తలు ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ముఖ్య గమనిక: ი మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా 181 లేదా 100/112 నంబర్లకు డయల్ చేయాలని అధికారులు సూచించారు.

# అధికంగా మద్యం సేవించి వ్యక్తి మృతి



గూడూరు పల్లెవెలుగు మార్చి 11

అధికంగా మద్యం సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని కె.నాగలాపురంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై అఖిల్ కుమార్ మాట్లాడుతూ గుత్తి మండలం ఊటకల్లుకు చెందిన శ్రీనివాసులు (52) బంధువులు కే. నాగలాపురంలో మంగళవారం శ్రీ సుంకుల పరమేశ్వరి అమ్మవారి దేవర కార్యక్రమానికి మృతుడు శ్రీనివాసులు రావడం జరిగిందన్నారు. దేవర అనంతరం అధికంగా మద్యం సేవించి రోడ్డు పక్కన పడిపోవడం జరిగిందన్నారు. బంధువులు ఎవరు శ్రీనివాసులును చూసుకోకుండా వదిలేసి వెళ్లిపోవడం జరిగిందన్నారు. అధిక మద్యం కారణంగా మృతి చెందాడన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై అఖిల్ కుమార్ తెలిపారు.

# నేడు కర్నూలు నగరపాలకలో సర్వసభ్య సమావేశం: కమిషనర్ పి. విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగరపాలక సంస్థ పాలకవర్గ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ఉదయం 11 గంటలకు బడ్జెట్ సమావేశం, అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బడ్జెట్ ఆమోదం అనంతరం సర్వసభ్య సమావేశంలో మొత్తం 65 తీర్మానాలపై సభ్యులు చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారని పేర్కొన్నారు.స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా ఈ నెల 17న ప్రస్తుత పాలకవర్గం గడువు ముగియనున్న నేపథ్యంలో ఇది తుది సర్వసభ్య సమావేశంగా ఉండనుందని తెలిపారు.



# ప్రతి ఇంట్లో స్వచ్ఛ కార్యకర్త అవసరం : కర్నూలు








**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ విద్యార్థులను స్వచ్ఛతకు బ్రాండ్ అంబాసిడర్‌లుగా తీర్చిదిద్దాలి. పాఠశాల, కళాశాలల నిర్వాహకులతో సమావేశం**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరాన్ని 'స్వచ్ఛ నగరం'గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఇంట్లో ఒక స్వచ్ఛ కార్యకర్త అవసరమని, విద్యార్థుల నుంచే మార్పుకు శ్రీకారం చుట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నగరంలోని పాఠశాల, కళాశాలల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షన్ మార్గదర్శకాల్లో భాగంగా విద్యాసంస్థల నిర్వాహకులు, విద్యార్థుల పాత్రలను కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులను స్వచ్ఛ సైన్యంగా తీర్చిదిద్దాలని సూచించారు. నగరానికి మెరుగైన ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రతి విద్యాసంస్థలో మరుగుదొడ్లు, డస్ట్‌బిన్‌లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, తడిపొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించడం, హోం కంపోస్టింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు, మెప్మా సిబ్బంది ద్వారా ప్రజల్లో విస్తృతంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మార్పు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి స్వచ్ఛత నియమాలు పాటించే ఇక్కడి పౌరులు, ఇక్కడ ఉన్నప్పుడు వాటిని పాటించకపోవడం బాధాకరమన్నారు. ప్రతి పౌరుడి భాగస్వామ్యంతో నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దవచ్చని, అందరూ సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి నాగ ప్రసాద్ బాబు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మదిరే గ్రామంలో ఇఫ్తార్ విందు

**విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భాస్కర్ రెడ్డి.**





**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని మండల పరిధిలోని మధిర గ్రామం బీసీ కాలనీలో నూతనంగా వెలిసిన దర్గలో బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మదిరే భాస్కర్ రెడ్డి రఘురామయ్య అశోక్ నంద రెడ్డి,దేవిశెట్టి ప్రకాష్, నూర్ అహమ్మద్ లు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో 30 రోజులుగా ఉపవాసం ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రతి పండుగలను సోదర భావంతో మదిరే గ్రామంలో జరుపుకోవడం సంతోషకర విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం సోదరులు జేఏసీ నాయకులు అయ్యాలప్ప, నరేంద్ర యాదవ్,గోపాల్ ఆచారి, కమతం వెంకటేష్. సీఐ నల్లప్ప గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు,సైబర్ మోసాలు,మహిళల భద్రత పై అవగాహన









**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

బాల్య వివాహాలు, సైబర్ మోసాలు, మహిళల భద్రత పై పోలీసులు అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు, పాఠశాలలు మరియు సమావేశాల ద్వారా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా పోలీసు అధికారులకు సూచించారు.ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీసు అధికారులు గ్రామాలు, పాఠశాలలు సందర్శిస్తున్నారు.ర్యాలీల ద్వారా, గ్రామ సభలు , సమావేశాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్యంగా పోలీస్ సేవలపై, కాల్స్ ప్రాముఖ్యత, విద్యార్థినులకు మహిళల భద్రత, సైబర్ మోసాల నుండి జాగ్రత్తలు, రోడ్డు భద్రత నియమాల గురించి వివరించారు. అదే విధంగా శక్తి యాప్, డయల్ 112 , చైల్డ్ లైన్ 1098, సైబర్ హెల్ప్ లైన్ 1930 టోల్ ఫ్రీ నంబర్ల వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, డ్రగ్స్ దుష్ప్రభావాలు, బాల్య వివాహాల నిరోధ చట్టం, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, మహిళల పై జరిగే నేరాల పై కూడా విద్యార్థులకు వివరించారు.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

ఉపాధి హామీ పనులలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడానికి సామాజిక తనిఖీ (రాశీఎఖుశ్రీ ాబనఫ్) ఒక కీలక ప్రక్రియ గడివేముల మండలంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ పిడి, సూర్యనారాయణ రావు, ఏపిడి, సాంబశివరావు,ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు మండల గ్రామస్థాయిలో జరిగిన పనులు,2024-25 సంవత్సరానికి సంబంధించిన ఖర్చులను అధికారులు మరియు ప్రజల భాగస్వామ్యంతో నిశితంగా పరిశీలించి, రికార్డులను క్షేత్రస్థాయి వాస్తవాలతో వెలుగులోకి తీసుకురావడం జరిగింది. ఇది నిధుల దుర్వినియోగాన్ని ఉపాధి హామీ సామాజిక తనిఖీ ముఖ్య అంశాలు గ్రామ సభల ద్వారా పనుల రికార్డులను తనిఖీలు చేసి మస్టర్ రోల్స్, వేతన చెల్లింపులు, మెటీరియల్ ఖర్చులు మరియు పనుల నాణ్యతను తనిఖీ నిర్వహణలో కొన్ని గ్రామాలలో జరిగిన వాటిని గురించి డిఆర్పి కిరణ్ సామాజిక తనిఖీలలో భాగంగా సమావేశంలో అవకతవకల గుర్తించి దాదాపు 50769 రూపాయలు అవకతలను జరిగాయని అధికారుల ఎదుట నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి చంద్రమోహన్, జిల్లా విజిలెన్స్ సెక్షన్ అధికారులు పరమేశ్వరుడు, రాజశేఖర్ రెడ్డి, గడివేముల మండలం ఏవో, చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ భాస్కర్, హౌసింగ్ డిపార్ట్మెంట్, మూర్తి, సలీం, ఉపాధి హామీ ఎపిఓ వెంకటరమణ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల కొరతను ఆసరాగా చేసుకుని సైబర్ మోసాలు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



ప్రస్తుతం చోటు చేసుకుంటున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత ను ఆసరాగా చేసుకుని కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రజలను భయపెట్టి గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోతుందని వెంటనే బుకింగ్ చేయాలి, ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయి వంటి తప్పుడు సందేశాలు పంపిస్తూ సైబర్ మోసాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ బుధవారం తెలిపారు. సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, మెసేజ్‌లు లేదా నకిలీ లింక్‌ల ద్వారా గ్యాస్ సబ్సిడీ, గ్యాస్ బుకింగ్ ప్రత్యేక డిస్కౌంట్ ల పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయన్నారు.ఇలాంటి సందేశాలు వచ్చినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. గ్యాస్ సిలిండర్ బుకింగ్ కోసం అధికారిక గ్యాస్ ఏజెన్సీ యాప్‌లు లేదా అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలి. తెలియని వ్యక్తులు పంపే లింక్‌లపై క్లిక్ చేయకూడదు. ఫోన్ ద్వారా అడిగినా ాఖా, బ్యాంక్ వివరాలు, పిన్ వంటి గోప్యమైన సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదు. సోషల్ మీడియాలో వచ్చే నకిలీ ఆఫర్లు, తప్పుడు ప్రచారాలను నమ్మకూడదు.ఎవరైనా సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి , సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు.

# పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు

**మహానంది, పల్లె వెలుగు**

పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వెలుగోడు మండలం వేల్పనూరులో మహానంది మండలం మసీదుపురానికి చెందిన నవీన్ కుమార్ రెడ్డి రూ. 3,36,949,లక్ష్మీదేవి రూ. 33,795, చాకలి మద్దమ్మ రూ. 25,166, అలాగే గాజులపల్లెకు చెందిన కలిమున్ రూ. 55,700, షేక్ హుస్సేన్ భాషా రూ. 36,195 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డిల చొరవతో వైద్య సహాయం కోసం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# -బడ్జెట్ సమావేశాల్లో బిల్లు వస్తుందని ఆశ పడ్డ వాస్తవ సాగుదార్లు

**ప్రస్తావన సైతం లేకుండానే అసెంబ్లీ నిరవధిక వాయిదా కేంద్రాన్ని మెప్పించేందుకేనా**



కౌలు రైతుల సంక్షేమం కోసం కొత్త చట్టం తీసుకొచ్చి వారికి బ్యాంక్ రుణాలు సహా ప్రభుత్వ పథకాలన్నింటినీ వర్తింపజేస్తామన్న టిడిపి కూటమి ఆ హామీ నుంచి యుటర్న్ తీసుకున్నట్లు తెలుస్తోంది. కూటమి అధికారంలోకొచ్చాక ఫిబ్రవరి-మార్చిలో జరిగిన మూడవ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనైనా 'కౌలు' బిల్లు ఆమోదం పొంది కొత్త చట్టం వస్తుందని ఆశించిన కౌలు రైతుల ఆశలు నెరవేరకుండానే శుక్రవారం సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. కూటమి ప్రభుత్వం కొలువుతీరిన కొత్తలో కౌలు చట్టంపై కొంత హడావుడి జరగ్గా, అనంతరం ఆ విషయం క్రమంగా మసకబారనారంభించింది. వరుసగా రెండు వ్యవసాయ బడ్జెట్ ప్రసంగ పాఠాల్లో చట్టం తెస్తామన్న ప్రస్తావన ఉండగా, మూడవ బడ్జెట్ స్పీచ్‌లో ఆ ఊసే లేదు. సభా చర్చల్లో మంత్రి అచ్చెన్నాయుడు కౌలు రైతులను ఇతరత్రా ఆదుకుంటున్నామన్నారే తప్ప చట్టం గురించి కనీస మాత్రం పేర్కొనలేదు. ఈ పరిణామాలతో కౌలు చట్టం హామీ నుంచి కూటమి సర్కార్ పూర్తిగా వెనక్కి తగ్గినట్లు అర్థమవుతోంది. ప్రభుత్వ వర్గాల్లో సైతం ఇదే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో లక్షల మంది కౌలు రైతులున్నారని, అత్యధిక భూమిని వారే సాగు చేస్తున్నారని, వారి గుర్తింపునకు గత వైసిపి ప్రభుత్వం భూమి యజమాని సంతకం తప్పనిసరి చేసిందని టిడిపి కూటమి బాధ పడింది. వైసిపి ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని రద్దు చేసి కౌలు రైతుల గుర్తింపునకు సరళమైన కొత్త చట్టం తెస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొంది. 'అన్నదాత సుఖీభవ' సహా రైతులకు అమలు చేసే అన్ని పథకాలనూ కౌలు రైతులకు వర్తింపజేస్తామంది. కూటమి సర్కార్ వచ్చి 20 మాసాలైనా లక్షలాది మంది కౌలు రైతుల సంక్షేమానికి సంబంధించిన బిల్లు అతీగతీ లేదు. రైతులకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించే 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని కౌలు రైతులకు కూడా అమలు చేస్తామని సర్కారు తెలిపింది.

## డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ మండల సెక్రటరీ మహేష్



కొలిమిగుండ్ల విలేకరి పల్లె వెలుగు న్యూస్ రిపోర్టర్ మహేష్ :-

కొలిమిగుండ్ల మండలంలో ఉన్నటువంటి డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేకంగా డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ మండల సెక్రటరీ మహేష్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో వేలాది మంది డ్రైవర్లు తమ కుటుంబాల పోషణ కోసం కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు. అయితే వారికి సరైన సామాజిక భద్రత, ఆరోగ్య సదుపాయాలు, బీమా వంటి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం వెంటనే డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, వారికి బీమా, పెన్షన్, ప్రమాద భృతి, ఆరోగ్య సేవలు వంటి పథకాలను అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ పత్రికలను పంపిణీ చేశారు. డ్రైవర్ల ఐక్యతతో తమ హక్కులను సాధించుకోవాలని మహేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ట్రెజరరీ శ్రీరంగా,స్థానిక డ్రైవర్లు మరియు ఏఐటీయూసీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో అక్రమ కట్టడాల కూల్చివేత: అధికారుల 'యాక్షన్' షురూ

స్పందించిన కల్లూరు తహశీల్దార్.. రోడ్డు స్థలంలో పాతిన రాళ్లు తొలగింపు. అక్రమార్కులకు వీఆర్వో మహేశ్వర్ రెడ్డి హెచ్చరిక: 'ప్రభుత్వ స్థలాల జోలికొస్తే కఠిన చర్యలు తప్పవు'. సత్వరమే స్పందించిన అధికారులకు ఇందిరమ్మ కాలనీ వాసుల కృతజ్ఞతలు.

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కల్లూరు మండలం పందిపాడు ఇందిరమ్మ కాలనీలో రోడ్డు స్థలాన్ని ఆక్రమించేందుకు కబ్జాదారులు చేసిన కుట్రలను అధికారులు వెనువెంటనే అడ్డుకున్నారు. కాలనీ నివాసులు గత మంగళవారం అందజేసిన ఫిర్యాదుపై కల్లూరు తహశీల్దార్ కె. ఆంజనేయులు మెరుపు వేగంతో స్పందించారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది కాలనీలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, ఆక్రమణదారుల ఆట కట్టించారు. క్షేత్రస్థాయిలో విచారణ – ఆక్రమణల తొలగింపు: తహశీల్దార్ ఆదేశాల మేరకు వీఆర్వో (ఎ=వా) మహేశ్వర్ రెడ్డి మరియు రెవెన్యూ సిబ్బంది కాలనీలో పర్యటించారు. లేఅవుట్ ప్రకారం రోడ్డు





స్థలంగా ఉన్న ప్రదేశంలో అక్రమార్కులు పాతిన రాళ్లను అధికారులు స్వయంగా తొలగించారు. ఈ సందర్భంగా వీఆర్వో మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాలను, సామాజిక అవసరాల కోసం కేటాయించిన పార్కులను, రోడ్లను ఆక్రమించే ప్రయత్నం చేస్తే ఎంతటి వారైనా సరే వదిలేది లేదని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఘాటుగా హెచ్చరించారు. అధికారులకు కాలనీ వాసుల జేజేలు: తమ సమస్యను విన్న వెంటనే స్పందించి, రోడ్డు స్థలాన్ని కాపాడినందుకు కాలనీ పెద్దలు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తహశీల్దార్ కె. ఆంజనేయులు , వీఆర్వో మహేశ్వర్ రెడ్డి మరియు ఇతర అధికారులకు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారుల అండ ఉంటే కబ్జాదారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయవచ్చని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు అన్వర్ భాషా, శేఖర్ రెడ్డి, మౌలాలి, నాగరాజు ,మరియు పెద్ద సంఖ్యలో కాలనీ నివాసులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లోకి మోడీ డబ్బులు



పల్లె వెలుగు

ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆర్థిక వెసులుబాటు లభించనుంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్' పథకం నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 13వ తేదీన కృష్ణా జిల్లా గన్నవరంలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బటన్ నొక్కి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 46.80 లక్షల మంది అర్హులైన రైతుల ఖాతాల్లో రూ. 2,808 కోట్లను నేరుగా జమ చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ 'పీఎం కిసాన్' పథకం కింద లభించే రూ. 2,000 మరియు రాష్ట్ర ప్రభుత్వ 'అన్నదాత సుఖీభవ' కింద అందజేసే రూ. 4,000 కలిపి మొత్తం రూ. 6,000 ఒకేసారి రైతుల ఖాతాల్లో జమ కావడం విశేషం. ఈ పథకం అమలు తీరును పరిశీలిస్తే, రైతు కుటుంబాలకు పెట్టుబడి సాయం అందించడంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ఇప్పటికే రెండు విడతలుగా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 6,309 కోట్లను రైతు కుటుంబాలకు పంపిణీ చేసినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. ఉగాది పండుగకు ముందే ఈ నిధులు విడుదల కావడం వల్ల వ్యవసాయ పనులకు, ముఖ్యంగా వచ్చే ఖరీఫ్ సీజన్ సన్నాహాలకు రైతులకు ఎంతో ఊరట లభించనుంది. లబ్ధిదారులు తమ ఈ–కేవైసీ (వ–ఖ్జ) ప్రక్రియను పూర్తి చేసుకున్నారో లేదో ఒకసారి సరిచూసుకోవాలని, ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా నిధులు నేరుగా ఖాతాల్లోకి వచ్చేలా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ యంత్రాంగం మరియు బ్యాంకింగ్ వ్యవస్థల సమన్వయంతో ఈ భారీ నగదు బదిలీ ప్రక్రియను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

## ప్రభుత్వంపై బురద జల్లడం మానుకోవాలి

జగన్‌కు మంత్రి సవిత హితవు



కూటమి ప్రభుత్వంపై మాజీ సిఎం వైఎస్ జగన్ బురద జల్లడం మానుకోవాలని చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత హితవు పలికారు. తన రాజకీయ ఉనికి కోసం, జగన్ వీకెండ్ రాజకీయాలు చేస్తున్నారని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన అసమర్థ పాలనతో వ్యవస్థలన్నీ ధ్వంసమయ్యాయని తెలిపారు. ఇంట్లో ఎంతమంది బిడ్డలు ఉంటే అందరికీ అమ్మఒడి పథకం ఇస్తామని చెప్పి జగన్ దంపతులు మోసం చేశారన్నారు. బిసి బిడ్డలకు రూ.110 కోట్ల డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లించకుండా బకాయిలు పెడితే, కూటమి ప్రభుత్వం ఆ బకాయిలన్నింటినీ చెల్లించిందని గుర్తు చేశారు.వ్యవసాయం, రైతుల సమస్యలపై మాజీ సిఎం జగన్ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమైనవని వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు తెలిపారు. రైతుల పేరుతో అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించడం జగన్‌కు అలవాటైపోయిందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## హైటెక్ అడుగులతో వ్యవసాయానికి స్వర్ణ యుగం

పల్లె వెలుగు

దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలిచిన వ్యవ సాయ రంగం ప్రస్తుతం అనేక సంక్లిష్ట సవాళ్లను ఎదు ర్కొంటోంది. వాతావరణ మార్పులు, అనిశ్చిత వర్షపాతం, భూసారహ్రాసం, పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు, మార్కెట్ అనిశ్చితి వంటి సమస్యలు రైతు జీవితాన్ని క్లిష్టతరం చేస్తు న్నాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయశాఖ హైటెక్ సాంకే తిక పరిజ్ఞానాన్ని ఆమోదించే దిశగా అడుగులు వేయడం సమయానుకూలమైన, దూరదృష్టితో కూడిన నిర్ణయంగా భావించాలి. ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో సమర్థ వంతంగా వినియోగించడం ద్వారా రైతు ఆదాయం పెంపు, దిగుబడి వృద్ధి, వనరుల సంరక్షణ వంటి లక్ష్యాలు సాధ్యమవుతాయి. ఇప్పటి ప్రపంచంలో వ్యవసాయం కేవలం సంప్రదాయ పద్ధతులకే పరిమితం కావడం సాధ్యం కాదు. ప్రపంచవ్యాప్తంగా డేటా ఆధారిత వ్యవసాయం,(ూస్త్రతీఅఎబశ్రీబతీవ) ఖచ్చితత్వ వ్యవసాయం, డ్రోన్లు, ఉపగ్రహ చిత్రాలు, సెన్సార్లు, కృత్రి మ మేధస్సు వంటి సాంకేతిక పరిజ్ఞానాలు విస్తృతంగా వినియోగంలోకి వచ్చాయి. ఇవి పంటల ఆరోగ్య పరిస్థితిని, నేలలోని పోషక స్థాయిలను, నీటి అవసరాన్ని ముందుగానే అంచనా వేసి రైతులకు సరైన సూచనలు అందించగలవు. ఈ విధంగా పంటలపై వచ్చే ఒత్తిడి, వ్యాధులు, నీటికొరత వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్య లు తీసుకునే అవకాశం కలుగుతుంది.

ఉపగ్రహసాంకేతికత (ూస్త్రతీఅఎబశ్రీబతీవ )డ్రోన్ సర్వేలు ద్వారా పంటల స్థితిగతులను సున్నిత స్థాయి లో గమనించడం ఒక విప్లవాత్మక మార్పుగా నిలవవచ్చు. పంటలో చిన్న మార్పులు వచ్చినా వాటిని గుర్తించి రైతులకు హెచ్చరికలు అందించడం ద్వారా నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చు. అంతేకాకుండా నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించడం, ఎరువుల వినియోగాన్ని ఖచ్చితంగా అంచనా వేయడం ద్వారా ఖర్చులు తగ్గుతాయి. ఇది రైతు లాభదాయకతను పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుంది. అయితే సాంకేతికత ప్రవేశపెట్టడమే సరిపోదు. దాని అమలు సక్రమంగా జరగాలి. ముఖ్యంగా మన దేశంలో చిన్న సన్నకారు రైతులే ఎక్కువ. వారికి అధునాతన పరికరాలు అందుబాటులోకి రావాలంటే ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. సబ్సిడీలు, సమూహ ఆధారిత వినియోగ విధానాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా పరికరాలు పంచుకునే విధా నం వంటి చర్యలు తీసుకోవాలి. లేకపోతే సాంకేతికత పెద్ద రైతులకు మాత్రమే పరిమితమై అసమానతలను పెంచే ప్రమాదం ఉంది. సాంకేతిక పరిజ్ఞానం రైతుకు సహాయకు రాలిగా మారాలంటే శిక్షణ అత్యవసరం. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, వ్యవసాయ విస్తరణాధికారులకు సాంకేతిక శిక్షణ ఇవ్వడం, రైతులకు సులభ మైన భాషలో మార్గదర్శకాలు అందించడం అవసరం. డిజి టల్ వేదికల ద్వారా మొబైల్ యాప్లు, సందేశ సేవలు, కాల్ సెంటర్లు వంటి సౌకర్యాల ద్వారా రైతులకు సమయా నుకూల సమాచారం అందించాలి. మార్కెట్ అనుసంధానం కూడా హైటెక్ వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తుంది. పంటల





ధరల సమాచారం, డిమాండ్ అంచనాలు, నిల్వ సదు పాయాల వివరాలు వంటి అంశాలను డిజిటల్ ప్లాట్ ఫారమ్ల ద్వారా రైతులకు అందిస్తే వారు సరైన నిర్ణయా లు తీసుకోవచ్చు. ముందస్తు ఒప్పంద వ్యవసాయం, నేరుగా వినియోగదారులకు విక్రయం వంటి అవకాశాలు విస్తరిస్తా యి. డేటా ఆధారిత వ్యవసాయం రైతుకు పంట ఎంపిక లో, సాగు కాల నిర్ణయంలో, మార్కెట్ఎంపికలో కీలకంగా మారుతుంది. అదే విధంగా డేటాభద్రత గోప్యత అంశాలను విస్మరించరాదు. రైతుల భూమి, పంటల వివరాలు వంటి సమాచారాన్ని రక్షించేందుకు స్పష్టమైన విధానాలుఉండాలి. సాంకేతికత వినియోగం పారదర్శకంగా ఉండి రైతు ప్రయో జనాలను కాపాడాలి. ప్రభుత్వ పర్యవేక్షణతో పాటు నిపుణుల సూచనల ఆధారంగా వ్యవస్థలు రూపొందించాలి. వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో క్లైమేట్ స్మార్ట్ వ్యవసాయం అత్యవసరం. మట్టిఆరోగ్య పటాలు, వర్షపాతం అంచనాలు, నీటి నిర్వహణ సాంకేతికతలు రైతులకు రక్షణ కవచంలా నిలుస్తాయి. దీర్ఘకాలికంగా చూస్తే ఇది ఆహార భద్రతకు బలమైన ఆధారంగా నిలుస్తుంది. మొత్తం మీద వ్యవసాయ శాఖ హైటెక్ దిశగా అడుగులు వేయడం శుభ సూచకం. అయితే ఇది కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, నేలమీద స్పష్టమైన ఫలితాలుగా మారాలి. రైతు ఆదాయం పెరగడం, వ్యయాలు తగ్గడం, పంట నష్టాలు తగ్గడం వంటి స్పష్టమైన ప్రయోజనాలుకనబడితేనే ఈ ప్రయత్నం సార్థకమవుతుంది. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, నిపుణులు, రైతులు కలిసికట్టుగా కృషి చేస్తేనే సాంకేతికత నిజమైన మార్పుకు హదపడుతుంది. హైటెక్ వ్యవసాయం ఒక ఆశాకిరణం. సరైన ప్రణాళిక, సమర్థ అమలు, సమగ్ర భాగస్వామ్యంతో ఇది రైతు జీవితాన్ని స్థిరత్వం వైపు నడిపించగలదు. వ్యవసాయం లాభదాయకం గా, సుస్థిరంగా మారే దిశగా ఈ మార్పు ఒక కీలక మైలురాయిగా నిలవాలని ఆకాంక్షిద్దాం.రైతులకు సులభ మైన భాషలో మార్గదర్శకాలు అందించడం అవసరం.మట్టిఆరోగ్య పటాలు, వర్షపాతం అంచనాలు, నీటి నిర్వహణ సాంకేతికతలు రైతులకు రక్షణ కవచంలా నిలుస్తాయి. దీర్ఘకాలికంగా చూస్తే ఇది ఆహార భద్రతకు బలమైన ఆధారంగా నిలుస్తుంది. మొత్తం మీద వ్యవసాయ శాఖ హైటెక్ దిశగా అడుగులు వేయడం శుభ సూచకం. అయితే ఇది కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, నేలమీద స్పష్టమైన ఫలితాలుగా మారాలి. రైతు ఆదాయం పెరగడం, వ్యయాలు తగ్గడం, పంట నష్టాలు తగ్గడం వంటి స్పష్టమైన ప్రయోజనాలుకనబడితేనే ఈ ప్రయత్నం సార్థకమవుతుంది. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, నిపుణులు, రైతులు కలిసికట్టుగా కృషి చేస్తేనే

సాంకేతికత నిజమైన మార్పుకు హదపడుతుంది. హైటెక్ వ్యవసాయం ఒక ఆశాకిరణం. సరైన ప్రణాళిక, సమర్థ అమలు, సమగ్ర భాగస్వామ్యంతో ఇది రైతు జీవితాన్ని స్థిరత్వం వైపు నడిపించగలదు. వ్యవసాయం లాభదాయకం గా, సుస్థిరంగా మారే దిశగా ఈ మార్పు ఒక కీలక మైలురాయిగా నిలవాలని ఆకాంక్షిద్దాం.రైతులకు సులభ మైన భాషలో మార్గదర్శకాలు అందించడం అవసరం. డిజి టల్ వేదికల ద్వారా మొబైల్ యాప్లు, సందేశ సేవలు, కాల్ సెంటర్లు వంటి సౌకర్యాల ద్వారా రైతులకు సమయా నుకూల సమాచారం అందించాలి. మార్కెట్ అనుసంధానం కూడా హైటెక్ వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తుంది. పంటల ధరల సమాచారం, డిమాండ్ అంచనాలు, నిల్వ సదు పాయాల వివరాలు వంటి అంశాలను డిజిటల్ ప్లాట్ ఫారమ్ల ద్వారా రైతులకు అందిస్తే వారు సరైన నిర్ణయా లు తీసుకోవచ్చు. ముందస్తు ఒప్పంద వ్యవసాయం, నేరుగా వినియోగదారులకు విక్రయం వంటి అవకాశాలు విస్తరిస్తా యి. డేటా ఆధారిత వ్యవసాయం రైతుకు పంట ఎంపిక లో, సాగు కాల నిర్ణయంలో, మార్కెట్ఎంపికలో కీలకంగా మారుతుంది. అదే విధంగా డేటాభద్రత గోప్యత అంశాలను విస్మరించరాదు. రైతుల భూమి, పంటల వివరాలు వంటి సమాచారాన్ని రక్షించేందుకు స్పష్టమైన విధానాలుఉండాలి. సాంకేతికత వినియోగం పారదర్శకంగా ఉండి రైతు ప్రయో జనాలను కాపాడాలి. ప్రభుత్వ పర్యవేక్షణతో పాటు నిపుణుల సూచనల ఆధారంగా వ్యవస్థలు రూపొందించాలి. వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో క్లైమేట్ స్మార్ట్ వ్యవసాయం అత్యవసరం. మట్టిఆరోగ్య పటాలు, వర్షపాతం అంచనాలు, నీటి నిర్వహణ సాంకేతికతలు రైతులకు రక్షణ కవచంలా నిలుస్తాయి. దీర్ఘకాలికంగా చూస్తే ఇది ఆహార భద్రతకు బలమైన ఆధారంగా నిలుస్తుంది. మొత్తం మీద వ్యవసాయ శాఖ హైటెక్ దిశగా అడుగులు వేయడం శుభ సూచకం. అయితే ఇది కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, నేలమీద స్పష్టమైన ఫలితాలుగా మారాలి. రైతు ఆదాయం పెరగడం, వ్యయాలు తగ్గడం, పంట నష్టాలు తగ్గడం వంటి స్పష్టమైన ప్రయోజనాలుకనబడితేనే ఈ ప్రయత్నం సార్థకమవుతుంది. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, నిపుణులు, రైతులు కలిసికట్టుగా కృషి చేస్తేనే సాంకేతికత నిజమైన మార్పుకు హదపడుతుంది. హైటెక్ వ్యవసాయం ఒక ఆశాకిరణం. సరైన ప్రణాళిక, సమర్థ అమలు, సమగ్ర భాగస్వామ్యంతో ఇది రైతు జీవితాన్ని స్థిరత్వం వైపు నడిపించగలదు. వ్యవసాయం లాభదాయకం గా, సుస్థిరంగా మారే దిశగా ఈ మార్పు ఒక కీలక మైలురాయిగా నిలవాలని ఆకాంక్షిద్దాం.

# పతనం అంచున ప్రజారోగ్యం -జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో





**పల్లె వెలుగు**

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశాం, చేస్తూనే ఉన్నాం. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశ పెట్టారు. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విష యంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాం గంలోపొందు పరిచారు. ఇన్ని దశాబ్దాలు గడిచిపోయినా అందరికి కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో పాల కులు విఫలమయ్యారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై దాడుల పరంపర కొనసాగుతూనే ఉన్నది. కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. కొత్త మందులు, చికిత్సలు, అధునాతన సాంకేతిక పరి జ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. నిన్నమొన్నటి వరకు ప్రపంచాన్ని చిగురుటాకులా వణికించిన కరోనా రక్కసి శాంతించినా అప్పు డు వాడిన మందుల ప్రభావం నుండి ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది కోలుకోలేకపోతున్నారు. కిడ్నీ సమస్యలు పెరిగిపోతున్నాయి. డయాలసిస్ కేంద్రాలు ఎన్ని పెట్టినా సరిపోవడంలేదు. ఇటీవల కాలంలో గుండె జబ్బులు పెరిగిపోయాయి. వయస్సుతో నిమిత్తంలేకుండా ఎనిమిది, తొమ్మిదేళ్ల వయసున్న చిన్నపిల్లల నుండి అరవై యేళ్లకు పైబడిన వారు గుండెజబ్బులకు లోనవుతున్నారు. ఆకస్మికంగా ఉన్న చోటనే కూలిపోయి క్షణాల్లో ప్రాణాలు వదులుతున్నారు. ఇక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. గతంలో వచ్చిన స్వైన్ఫ్లూ, ఎబోలా, డెంగ్యూ, చికెన్గున్యా, ఒకటే మిటిరకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగ నిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశా లున్నట్లు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు, ఆయుర్వేదం, హోమియో తదితర విభా గాల డాక్టర్లు, వైద్య నిపుణులు, శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సలహాలు ఇస్తున్నారు. ఈవిషయం ఇప్పు డు కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. ఈ వాస్తవాలు ప్రజలకు కూడా తెలియనివికావు. అయినా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు. కార ణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్క రోజులో పెరిగేది కాదు. బాల్యం నుంచి సమతుల్యమైన పోషక విలువలు కలిగిన పోష్టికాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటించే వారు భారత్లో కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగ నిరోధకశక్తి ఎలా వస్తుంది. మరొకపక్క వాయు, నీటి కాలుష్యాలు ప్రజారోగ్యాన్ని కోలుకోలేకుండా చేస్తున్నాయి. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమిత మవుతున్నాయి. మొన్న దేశరాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం తారాస్థాయికి చేరుకోవడంతో పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితులు ఏర్ప డ్డాయి. ఢిల్లీపరిసర ప్రాంతాల్లో ప్రధానంగా చలికాలం, వాయుకాలుష్యం చుట్టుముట్టడం, ఆ పౌరులను ఉక్కిబిక్కిరి చేయడం ప్రతియేడాది జరుగుతూనే ఉన్నది. యేడా దియేడాదికి పెరిగిపోతున్నది. ఒక్క ఢిల్లీయేకాదు, భారత దేశంలోని అనేకనగరాలు, పట్టణాలు వాయుకాలుష్యం తో అతలాకుతలం అవుతున్నాయి. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలుఅంతగా ఫలించడం లేదు. దీనికి తోడు వాహన కాలుష్యం పెరిగిపో తున్నది. ఫలితంగా కేన్సర్ లాంటి వ్యాధులు పంజా విసురుతున్నాయి. దీని బారినపడి లక్షలాది మంది ఆర్థి కంగా చితికి పోతుంటే మరికొందరు సకాలంలో సరైన వైద్యం అందకప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. యేటా సరాసరి దేశంలో పధ్నాలుగు లక్షలకుపైగా కేన్సర్ కేసు లు నమోదవుతున్నట్లు భారత వైద్య పరిశోధన మండలి జాతీయ కేన్సర్ నమోదు కార్యక్రమం నివేదికను బట్టి తెలుస్తున్నది. యాభై యేళ్లు వయసురాకముందే మహి ళలు, పురుషులు రకరకాల కేన్సర్ల బారిన పడుతుండటా నికి వారి జీవన శైలి, సంబంధిత అలవాట్లు ప్రధాన కారణమని పరిశోధకులు, వైద్యనిపుణులు విశ్లేషిస్తున్నారు. అలవాట్లను, జీవనశైలిని మార్పు చేసుకోవడం ద్వారా కేన్సర్ మహమ్మారిబారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని నిపు ణులుచెబుతున్నారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడంవల్ల నోరు, ఊపిరితిత్తులు, గొంతు, స్వరపేటిక కేన్సర్ల నుండి తప్పించుకోవచ్చునని డాక్టర్లు సలహా ఇస్తు న్నారు. అయితే ప్రజ ల్లో దీనిపై అవగాహన పెంచేందు కు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు జరగడంలేదు. ఒక పక్క పొగాకు సాగును ప్రోత్సహిస్తూనే మరొకపక్క నియంత్రిం చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. మద్య పానంకూడా ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని చెప్పుకునే పాలక పెద్దలు ఆప్రజారోగ్యా న్ని పణంగా పెట్టి ధనార్జన చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇవేకాదు కల్తీ కూడా ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపిస్తున్నది. ఇలాంటివి ఎన్నో ప్రజారో గ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. పాలకులు ఇప్పటికైనా మనస్సు పెట్టి ఆలోచించాలి. పెరుగుతున్న అవ సరాలకు అనుగుణంగా ఆస్పత్రులను, సిబ్బందిని పెంచి వైద్యసదుపాయాలు అందించాల్సిన అవసరం ఉంది.ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటించే వారు భారత్లో కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగ నిరోధకశక్తి ఎలా వస్తుంది. మరొకపక్క వాయు, నీటి కాలుష్యాలు ప్రజారోగ్యాన్ని కోలుకోలేకుండా చేస్తున్నాయి. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమిత మవుతున్నాయి. మొన్న దేశరాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం తారాస్థాయికి చేరుకోవడంతో పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితులు ఏర్ప డ్డాయి. ఢిల్లీపరిసర ప్రాంతాల్లో ప్రధానంగా చలికాలం, వాయుకాలుష్యం చుట్టుముట్టడం, ఆ పౌరులను ఉక్కిబిక్కిరి చేయడం ప్రతియేడాది జరుగుతూనే ఉన్నది. యేడా దియేడాదికి పెరిగిపోతున్నది. ఒక్క ఢిల్లీయేకాదు, భారత దేశంలోని అనేకనగరాలు, పట్టణాలు వాయుకాలుష్యం తో అతలాకుతలం అవుతున్నాయి. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలుఅంతగా ఫలించడం లేదు. దీనికి తోడు వాహన కాలుష్యం పెరిగిపో తున్నది. ఫలితంగా కేన్సర్ లాంటి వ్యాధులు పంజా విసురుతున్నాయి. దీని బారినపడి లక్షలాది మంది ఆర్థి కంగా చితికి పోతుంటే మరికొందరు సకాలంలో సరైన వైద్యం అందకప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. యేటా సరాసరి దేశంలో పధ్నాలుగు లక్షలకుపైగా కేన్సర్ కేసు లు నమోదవుతున్నట్లు భారత వైద్య పరిశోధన మండలి జాతీయ కేన్సర్ నమోదు కార్యక్రమం నివేదికను బట్టి తెలుస్తున్నది. యాభై యేళ్లు వయసురాకముందే మహి ళలు, పురుషులు రకరకాల కేన్సర్ల బారిన పడుతుండటా నికి వారి జీవన శైలి, సంబంధిత అలవాట్లు ప్రధాన కారణమని పరిశోధకులు, వైద్యనిపుణులు విశ్లేషిస్తున్నారు. అలవాట్లను, జీవనశైలిని మార్పు చేసుకోవడం ద్వారా కేన్సర్ మహమ్మారిబారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని నిపు ణులుచెబుతున్నారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడంవల్ల నోరు, ఊపిరితిత్తులు, గొంతు, స్వరపేటిక కేన్సర్ల నుండి తప్పించుకోవచ్చునని డాక్టర్లు సలహా ఇస్తు న్నారు. అయితే ప్రజ ల్లో దీనిపై అవగాహన పెంచేందు కు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు జరగడంలేదు. ఒక పక్క పొగాకు సాగును ప్రోత్సహిస్తూనే మరొకపక్క నియంత్రిం చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. మద్య పానంకూడా ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని చెప్పుకునే పాలక పెద్దలు ఆప్రజారోగ్యా న్ని పణంగా పెట్టి ధనార్జన చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇవేకాదు కల్తీ కూడా ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపిస్తున్నది. ఇలాంటివి ఎన్నో ప్రజారో గ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. పాలకులు ఇప్పటికైనా మనస్సు పెట్టి ఆలోచించాలి. పెరుగుతున్న అవ సరాలకు అనుగుణంగా ఆస్పత్రులను, సిబ్బందిని పెంచి వైద్యసదుపాయాలు అందించాల్సిన అవసరం ఉంది.

# తరలిపోతున్న ఎర్ర చందనం -స్మగ్లర్లపై కేసు నమోదు

**పల్లె వెలుగు**



ఎన్ని చట్టాలు చేసినా, ఎంతమంది అధికారు లను నియమించినా, మరెన్నిసార్లు హెచ్చరిం చినా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్రచందనం తరలిపోతూనే ఉన్నది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసు నమోదు చేస్తూనే ఉన్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకు కూడా వెనుకాడడం లేదు. అయినా ఇవేమీ ఈ స్మగ్లింగును ఆపలేకపోతున్నాయి. అరుదైన ఎర్రచందనం వృక్షసంపదను కాపాడేందుకు ఏకంగా ప్రత్యేక టాక్స్‌ఫోర్సును కూడా ఏర్పాటు చేశారు. అవసరమైన అన్ని హంగులు కూడా కల్పించారు. ప్రాణా లకు తెగించి సిబ్బంది కూడా రాత్రింబవళ్లు శక్తిమేరకు కృషి చేస్తూనే ఉన్నారు. ఏకంగా పదుల సంఖ్యలోస్మగ్లర్లు టాక్స్ ఫోర్స్ సిబ్బంది చేతిలో గతంలో మరణిచినా ఏ మాత్రం వెరవడం లేదు. అప్పుడప్పుడు తాత్కాలికంగా ఆగినట్లు కన్పించినా ఏదో ఒక దారిలో కళ్లుగప్పి తరలి పోతూనే ఉన్నది. ఇటీవల దాడుల్లో బయటపడుతున్న ఎర్రచందనం దుంగలు, పట్టుబడుతున్న స్మగ్లర్లు ఈ విషయం చెప్పకనే చెబుతున్నాయి. గత రెండు, మూడు దశాబ్దాలుగా అత్యంత విలువైన ఈ వృక్ష సంపదను తర లిస్తూనే ఉన్నారు. అయితే కూలీ కోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్న తమిళనాడుకు చెందిన కూలీలే పట్టుబడుతున్నారు తప్ప వారి వెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగు చూడడం లేదు. ఆయా ప్రాంతా ల్లో ఎవరిని అడిగినా ఈ ఎర్ర చందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరిది ఉందో కథలు కథలుగా చెప్తున్నారు. అయి నా పాలక పెద్దలు ఆవైపు దృష్టి సారించకుండా మూలా ల్లోకి వెళ్లకుండా ఈ అక్రమ స్మగ్లింగు నిరోధించేందుకు ప్రయత్నాలు చేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. బయోడైవర్సిటీ కూలీ కోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్న తమిళనాడుకు చెందిన కూలీలే పట్టుబడుతున్నారు తప్ప వారి వెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగు చూడడం లేదు. ఆయా ప్రాంతా ల్లో ఎవరిని అడిగినా ఈ ఎర్ర చందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరిది ఉందో కథలు కథలుగా చెప్తున్నారు. అయి నా పాలక పెద్దలు ఆవైపు దృష్టి సారించకుండా మూలా ల్లోకి వెళ్లకుండా ఈ అక్రమ స్మగ్లింగు నిరోధించేందుకు ప్రయత్నాలు సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనం కోట్లల్లో ధర పలుకుతు న్నది. అందుకే రాయలసీమలోని మాఫియా ముఠాలు కొందరు ఫ్యాక్షన్ నేతలు, ఇంకొందరు రాజకీయ వాదులు ఎర్రచందనం స్మగ్లింగు తమ వ్యాపకంగా మార్చుకున్నా రు. దీనికితోడు అటవీ, పోలీసు శాఖ సిబ్బంది అధికా రుల్లో కొందరు స్మగ్లర్లతో కుమ్మక్కు అవుతున్నారు. చట్టా ల్లోని లొసుగులుకూడా స్మగర్ల పాలిట వరాలుగా మారు తున్నాయి. వారిపై పెట్టిన కేసులను తిరుగులేని సాక్ష్యా లతో రుజువు చేయడంలో కొందరు అధికారులు విఫలమవుతున్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాను నిరోధించేం దుకు గతంలో ప్రత్యేకంగా తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేసిన టాక్సో ఫోర్స్ విభాగం రకరకాల సమస్యలతో కుదేలవుతున్నది. గతంలో ఇచ్చిన ప్రాధాన్యత పాలకులు నేడు అంతగా పట్టించుకోకపోవడం ఆ సిబ్బంది నిరుత్సా హంతో నీరసించిపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అరుదైన ఈ వృక్షసంపదను సంరక్షించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

# ఈనెల 12న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 11**

ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ (గురువారం) ములుగు మండలం ఇంచర్ల లోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల కు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరవుతున్నారని ఆయన తెలిపారు.కాగా ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, నాలుగు మున్సిపాలిటీల కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో, మార్చి 11,**



ప్రజలకు వేసవికాలం దృష్ట్యా త్రాగు నీటి ఎద్దడి కలగకుండా చూడాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు చర్యలు తీసుకోవాలని, నర్సరీ లలో మొక్కల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, సంపత్ రావు, డి ఆర్ డి ఓ, డి పి ఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ, హౌసింగ్ పి డి లతో కలిసి త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీల పెంపకం పై వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, మంగపేట, ఏటూరు నాగారం మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, సంపత్ రావు, డి ఆర్ డి ఓ, డి పి ఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ లతో కలిసి త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీల పెంపకం పై తాడ్వాయి, గోవిందరావు పేట, వెంకటాపూర్, ములుగు, మల్లంపల్లి మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వేరు వేరు గా సమీక్షించిన సందర్భాల్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, చేతి పంపులు, పైప్‌లైన్ల మరమ్మతులను గుర్తించి వెంటనే పూర్తి చేయాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికిఅందుతున్నాయా లేదా అని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని స్లాబ్ లెవెల్ పూర్తయిన ఇళ్లను గృహప్రవేశ కార్యక్రమానికి సిద్ధం చేసే విధంగా లబ్ధిదారులతో మాట్లాడాలన్నారు. రాబోయే వర్షాకాలం నాటికి మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉండేలా నర్సరీలలో మొక్కలను పెంచాలని, మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోస్తూ, అవి ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి నర్సరీలో గ్రీనరీ పెంపొందించేలా ప్రత్యేక సంరక్షణ చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ నెల 12వ తేదీ గురువారం రోజు ఇంచేర్ల ఏం ఆర్ ఫంక్షన్ హాల్ నందు ప్రజా ప్రతినిధులకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు ఆయా గ్రామాల కార్యదర్శులు సమాచారం అందించి ప్రజా ప్రతినిధులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. 99 రోజుల ప్రణాళిక పై శాఖల వారిగా పిపిటి ప్రజెంటేషన్ ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల పాత్ర పై కూలకుశంగా వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈలు, ఏ ఈ లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, హౌసింగ్ ఏ ఈ లు, పంచాయతీ సెక్రటరీలు, ఈ డి ఎం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించాలి-కౌన్సిలర్ రావుల వినయ్




కేసముద్రం, మార్చి 11

విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించి, కీర్తి ప్రతిష్టలు పొందాలని కేసముద్రం మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ రావుల వినయ్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని కేసముద్రం(వి) ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ ఎం రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుదేశించి మాట్లాడుతూ ఉన్నత చదువులకు వెళ్తున్న 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఉజ్వల భవిష్యత్తు కోసం సాహసోపేతమైన కొత్త ప్రయాణాన్ని ప్రారంభించాలని కోరుకున్నారు. పాఠశాల జీవితం ముగిసినా, మీ విజయ ప్రస్థానం ఇప్పుడే మొదలైందని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తరగతి గదులు, ఆటస్థలాలు, స్నేహితులతో పంచుకున్న అద్భుతమైన క్షణాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, మీ భవిష్యత్తు ఈ జ్ఞాపకాలతో మధురంగా ఉండాలని, మీరు ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థానానికి చేరుకోవాలని, కష్టపడి మీ కలలను నిజం చేసుకోవాలని కోరారు. మీరు నేర్చుకున్న విలువలు, క్రమశిక్షణతో జీవితంలో రాణించాలన్నారు. చదువుకున్న విద్యాసంస్థకు ఎప్పుడూ మంచి పేరు తెస్తారని, పాఠశాలను వదిలి వెళ్తున్నా, ఇక్కడి స్నేహబంధాలను, ఉపాధ్యాయుల బోధనలను మర్చిపోవద్దన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు

ములుగు జిల్లా బ్యూరో మార్చి 11



ఏటూరునగరం మండల కేంద్రానికి చెందిన ఒక పేద కుటుంబానికి కాకులమర్రి లక్ష్మణ్ బాబు అండగా నిలిచి మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే ఆయన, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ పేదల సంక్షేమానికి కృషి చేస్తూ వస్తున్నారు. ఏటూరునాగారం మండలానికి చెందిన బొల్లె ధనలక్ష్మిరామయ్య దంపతులు తమ కుమార్తె దివ్యశ్రీ వివాహం నిర్వహించడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న లక్ష్మణ్ బాబు , ఆ కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆ యువతి వివాహానికి సహాయంగా ₹10,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, పేదరికం కారణంగా ఏ ఆడబిడ్డ పెళ్లి ఆగిపోవడం సమాజానికి తగదని, అలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు తమ వంతు సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ, లక్ష్మణ్ బాబు ఎప్పుడూ ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకొని సహాయం చేస్తారని, సామాజిక సేవలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సహాయం ఆ కుటుంబానికి ఎంతో మానసిక ధైర్యం ఇచ్చిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, ఉపసర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డు సభ్యులు అంగాల వీరన్న, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజరావు, బట్టు గోపి, గంప కిరణ్, కొండాయి చిన్ని, పెద్దబోయిన బాలకృష్ణ, గండేపల్లి నాగరాజు, కాళ్ల రామకృష్ణ, దేపాక శ్రీరామ్, ఎర్రల సారయ్య, ఎంపెల్లి రాజు, బోట రమణయ్య, వంగరి బిక్షపతి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని లక్ష్మణ్ బాబు సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమాజంలో పేదలు మరియు అవసరమైన కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంచుతాయని పేర్కొన్నారు.

# కాటేస్తున్న కల్తీపాలు-కల్తీ, కల్తీ.. ఎటుచూసినా కల్తీ

పల్లె వెలుగు

ఇక్కడ, అక్కడ అని కాదు. తాగే నీటిలో కల్తీ, పాలల్లో కల్తీ, తినే పప్పులో కల్తీ, ఉప్పులో కల్తీ, విత్తనాల్లో కల్తీ, నూనెలో కల్తీ, చివరకు ప్రాణాపాయస్థితి నుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ, అది, ఇది అనికాదు. ఎక్కడ చూసినా కల్తీమయం అయిపోతున్నది. ఇది కలి యుగం కాదు, కల్తీయుగంగా మారిపోతున్న దేమోననిపిస్తు న్నది. రానురాను కల్తీ మనిషి మనుగడకే ప్రమాదంవాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. అన్నిటి కంటే ముఖ్యంగా పసి పిల్లల నుండి వయోవృద్ధుల వరకు నిత్యంవాడే పాలల్లో కల్తీ రానురాను తీవ్రరూపం దాల్చడం ఆందోళన కలిగించే అంశం. తాజాగా పశ్చిమగోదావరి జిల్లా, రాజమహేంద్ర వరంలో కల్తీపాలు తాగి ఇప్పటికే నలుగురు మరణించగా, మరో పన్నెండు మందివరకు ఆస్పత్రుల్లో మృత్యువుతో పోరాడుతున్నారు. లాలాచెరువు సమీపాన చౌడేశ్వరీనగర్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల పదిహేనో తేదీ శివరాత్రి రోజు నుండి కొంద రికి వాంతులు అవడం, మూత్ర విసర్జన కాకపోవడంతో పొట్ట ఉబ్బడం తదితర సమస్యలతో దాదాపు పధ్నాలుగు మంది ఒక్కొక్కరుగా వివిధ ఆస్పత్రు ల్లో చేరారు. వీరిలో ఇద్దరు ఆదివారం మృతిచెందగా, మరో ఇద్దరు నేటి తెల్ల వారుజామున మృతిచెందారు. బాధితుల్లో ఎక్కువ మంది అరవైయేళ్లు పైబడిన వారే కాగా, ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనారోగ్యా నికి గురికావడం, ఈ సంఖ్య అంతకంతకు పెరుగుతుండ డంతో ఆదివారం అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆస్పత్రులపాలైన బాధితులందరికీ ఒకేవ్యక్తి పాలు పోస్తుండటంతో అక్కడ కల్తీ జరిగి ఉండవచ్చునని అనుమానిస్తు న్నారు. ఆవ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారి స్తున్నారు. పాలల్లో కల్తీ జరగడం తెలుగు రాష్ట్రాల్లో ఇది మొదటిసారి కాదు. చివరిది కూడా కాకపోవచ్చు. గతంలో తెలంగాణలోనల్గొండజిల్లాలో ఒక వ్యాపారి ఇంటిపై దాడి చేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కృత్రిమపాలను స్వాధీనం చేసుకున్నారు. అక్కడే కాదు తరుచుగా వివిధ ప్రాంతాల్లో కల్తీ పాలు పట్టుబడుతూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా సేకరించిన ప్రతి మూడు పాల నమూనాల్లో ఒక దాంట్లో కల్తీ ఆనవాళ్లు కనపడుతున్నట్లు నిర్ధారించారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశంలో కూడా పాల ఉత్పత్తికి, వినియోగానికి తేడా అంతకంతకు పెరిగి పోతున్నది. దీని భర్తీ చేసేందుకు రసాయనికాలతోకూడిన పాలతోపాటు రకరకాల మార్గా లలో కల్తీపాలను పెంచు కుంటున్నారు. కొందరు వ్యాపా రులు పశువుల్లో కృత్రిమంగా పాలఉత్పత్తిని పెంచేందుకు అత్యంత ప్రమాదకరంగా ఆక్సోడూసిన్ ఇంజక్షన్లు విచ్చ ల విడిగా వాడుతున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి భారీ గా తెప్పించి ఒక ముఠా పాల ఉత్పత్తిదారులకు సరఫరా చేస్తున్న వైనాన్ని, ఔషధ నియంత్రణ అధికారులువలపన్ని గతంలో పట్టుకున్నారు. ఈఇంజక్షన్లు చేయడం వల్ల గెదె సహజంగా ఇచ్చే పాలకంటే రెండు, మూడు రెట్లు ఎక్కు వగా ఇస్తాయంటున్నారు. దీంతో పాల ఉత్పత్తిదారులు కొందరు ఇంజక్షన్లు ఇచ్చి తమ ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అవలంబిస్తున్నారు. కానీ ఈ ఇంజక్షన్ ఇచ్చిన గెదెల పాలు తాగడం వల్ల హార్మన్ల సమతుల్యత దెబ్బ తింటుందని, చిన్నతనంలోనే మోకాళ్ల సమస్యలు, తదితర శారీరక రుగ్మతలు సంభవించే అవకాశాలున్నట్లు వైద్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఎంతోకాలంగా ఇలాంటివ్యాపారులు కొందరు పాలశీతల కేంద్రాలకుకూడా సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు కూడాఉన్నాయి. గ్రామాల నుండి పాలు తీసుకొనివచ్చి అమ్ముకునేవారు ఎక్కడ పడితే అక్కడ ఏ నీళ్లు అంటే ఆ నీళ్లు కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనాలు ఉన్ననీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం పడుతున్నది. ఉత్పత్తికి, డిమాండుకు ఉన్న లోటును భర్తీచేసేందుకు ప్రభుత్వపరం గా త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు జరగడంలేదనేచెప్పొచ్చు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు విఫలమవుతున్నాయి. భారీఎత్తున చిన్న, సన్న కారు రైతులకు సమృద్ధిగా పాలుఇచ్చే సంకరజాతి ఆవుల ను, బర్రెలను ఏనాటినుంచో సరఫరా చేస్తూనే ఉన్నారు. కానీ ఆ రైతులు అవసరమైన మౌలికవసతులు కల్పించక పోవడంతో ఎనభై శాతంపైగా గిట్టుబాటుకాక ఆ రైతులు పాడిపశు వులను అమ్ముకున్నారు. అందుకే గ్రామాలనుంచి పాల ఉత్పత్తి అంతకంతకు తగ్గిపోతున్నది. ఇప్పుడు నగ రాల నుంచి గ్రామాలకు ప్యాకెట్ పాలు సరఫరా చేయాల్సిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రైవేట్ డెయిరీలు విజృం భించిపోతున్నా అదేసమయంలో సహకారం రంగం నడుస్తున్న అతిపెద్ద డెయిరీలు నష్టాలబాటలో మూసివేతకు దగ్గరలో ఉన్నాయి. కొన్నిమూసివేశారుకూడా. పాలకుల వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళికలులేవు. రైతులకు ప్రోత్సాహకాలు మాటలవరకే పరిమితమవుతు న్నాయి. ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని ఒకస్పష్టమైన ముం దస్తు ప్రణాళిక ప్రకారం పాలఉత్పత్తిని పెంచే చర్యలు తీసు కోవడంలో పాలకులు విఫలమ వుతున్నారనడంలో సందే హం లేదు. మన పూర్వీకులు ఈ విషయంలో ఎంతో ముందుచూపుతో వ్యవహరించారని చెప్పొచ్చు. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితేతప్ప కోట్లా ది గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడదని ఎన్నో సార్లు వక్కాణించారు. పాలఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీనేటి పాలకులు దాన్ని విస్మరిస్తున్నారు. ఫలితంగాపాల కల్తీ పెరిగిపోతున్నది. ఇదేపరిస్థితి కొనసాగితే కొరత తీవ్ర రూపందాల్చి దాన్ని భర్తీచేసేందుకు దళారులు కల్తీమార్గం లో విజృంభిస్తారు. ఇది మనిషి మనుగడకే ప్రమాదకరం.కొందరు పాలశీతల కేంద్రాలకుకూడా సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు కూడాఉన్నాయి. గ్రామాల నుండి పాలు తీసుకొనివచ్చి అమ్ముకునేవారు ఎక్కడ పడితే అక్కడ ఏ నీళ్లు అంటే ఆ నీళ్లు కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనాలు ఉన్ననీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం పడుతున్నది. ఉత్పత్తికి, డిమాండుకు ఉన్న లోటును భర్తీచేసేందుకు ప్రభుత్వపరం గా త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు జరగడంలేదనేచెప్పొచ్చు.మన పూర్వీకులు ఈ



విషయంలో ఎంతో ముందుచూపుతో వ్యవహరించారని చెప్పొచ్చు. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితేతప్ప కోట్లా ది గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడదని ఎన్నో సార్లు వక్కాణించారు. పాలఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీనేటి పాలకులు దాన్ని విస్మరిస్తున్నారు. ఫలితంగాపాల కల్తీ పెరిగిపోతున్నది. ఇదేపరిస్థితి కొనసాగితే కొరత తీవ్ర రూపందాల్చి దాన్ని భర్తీచేసేందుకు దళారులు కల్తీమార్గం లో విజృంభిస్తారు. ఇది మనిషి మనుగడకే ప్రమాదకరం.కొందరు పాలశీతల కేంద్రాలకుకూడా సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు కూడాఉన్నాయి. గ్రామాల నుండి పాలు తీసుకొనివచ్చి అమ్ముకునేవారు ఎక్కడ పడితే అక్కడ ఏ నీళ్లు అంటే ఆ నీళ్లు కలుపుతున్నారు. ఫ్లోరైడ్ పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు విఫలమవుతున్నాయి. భారీఎత్తున చిన్న, సన్న కారు రైతులకు సమృద్ధిగా పాలుఇచ్చే సంకరజాతి ఆవుల ను, బర్రెలను ఏనాటినుంచో సరఫరా చేస్తూనే ఉన్నారు. కానీ ఆ రైతులు అవసరమైన మౌలికవసతులు కల్పించక పోవడంతో ఎనభై శాతంపైగా గిట్టుబాటుకాక ఆ రైతులు పాడిపశు వులను అమ్ముకున్నారు. అందుకే గ్రామాలనుంచి పాల ఉత్పత్తి అంతకంతకు తగ్గిపోతున్నది. ఇప్పుడు నగ రాల నుంచి గ్రామాలకు ప్యాకెట్ పాలు సరఫరా చేయాల్సిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రైవేట్ డెయిరీలు విజృం భించిపోతున్నా అదేసమయంలో సహకారం రంగం నడుస్తున్న అతిపెద్ద డెయిరీలు నష్టాలబాటలో మూసివేతకు దగ్గరలో ఉన్నాయి. కొన్నిమూసివేశారుకూడా. పాలకుల వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళికలులేవు. రైతులకు ప్రోత్సాహకాలు మాటలవరకే పరిమితమవుతు న్నాయి. ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని ఒకస్పష్టమైన ముం దస్తు ప్రణాళిక ప్రకారం పాలఉత్పత్తిని పెంచే చర్యలు తీసు కోవడంలో పాలకులు విఫలమ వుతున్నారనడంలో సందే హం లేదు. మన పూర్వీకులు ఈ విషయంలో ఎంతో ముందుచూపుతో వ్యవహరించారని చెప్పొచ్చు. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితేతప్ప కోట్లా ది గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడదని ఎన్నో సార్లు వక్కాణించారు. పాలఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీనేటి పాలకులు దాన్ని విస్మరిస్తున్నారు. ఫలితంగాపాల కల్తీ పెరిగిపోతున్నది. ఇదేపరిస్థితి కొనసాగితే కొరత తీవ్ర రూపందాల్చి దాన్ని భర్తీచేసేందుకు దళారులు కల్తీమార్గం లో విజృంభిస్తారు. ఇది మనిషి మనుగడకే ప్రమాదకరం.

# తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఉండాల్సిన సమయం

తెలంగాణలో భానుడి భగభగలు మొదలయ్యాయి. వాతావరణ నిపుణుల హెచ్చరికల ప్రకారం, నేటి నుండి మార్చి 14వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగనున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఉష్ణోగ్రతలు 37 నుండి 38 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉండగా, ఉత్తర మరియు తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉండి 39 నుండి 40 డిగ్రీల వరకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. మార్చి నెల మధ్యలోనే ఈ స్థాయిలో ఎండలు మండిపోతుండటం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ మార్పులు మరియు వేడి గాలుల ప్రభావం వల్ల ఈ ఉష్ణోగ్రతల పెరుగుదల సంభవిస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరమని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిదని హెచ్చరిస్తున్నారు. ఎండల వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ ధరించడం మరియు వెంట నీటి బాటిల్ ఉంచుకోవడం తప్పనిసరి. శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఉండేందుకు కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. తీవ్రమైన ఎండల ప్రభావం చిన్నపిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీ స్త్రీలపై ఎక్కువగా ఉంటుంది కాబట్టి, వారి విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ ప్రత్యేకంగా సూచించింది. నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరమని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిదని హెచ్చరిస్తున్నారు. ఎండల వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ ధరించడం మరియు వెంట నీటి బాటిల్ ఉంచుకోవడం తప్పనిసరి. శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఉండేందుకు కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి.నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరమని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిదని హెచ్చరిస్తున్నారు. ఎండల వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ ధరించడం మరియు వెంట నీటి



బాటిల్ ఉంచుకోవడం తప్పనిసరి. తీవ్రమైన ఎండల ప్రభావం చిన్నపిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీ స్త్రీలపై ఎక్కువగా ఉంటుంది కాబట్టి, వారి విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ ప్రత్యేకంగా సూచించింది.నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరమని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిదని హెచ్చరిస్తున్నారు. ఎండల వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ ధరించడం మరియు వెంట నీటి బాటిల్ ఉంచుకోవడం తప్పనిసరి. తీవ్రమైన ఎండల ప్రభావం చిన్నపిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీ స్త్రీలపై ఎక్కువగా ఉంటుంది.

# ప్రతి సంక్షేమ పథకం అర్హులకు అందజేయడమే మా ప్రభుత్వ లక్ష్యం- మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి







**పల్లె వెలుగు మార్కాపురం.**

మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ లోని వైట్ హౌస్ వద్ద ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో "అక్షరమే అండగా పరిష్కారమే ఎజెండాగా" ఏర్పాటుచేసిన మార్కాపురం మున్సిపాలిటీలోని 33,34,35 వార్డ్ ల సమస్యల చర్చ పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి , రాష్ట్ర జర్నలిస్టుల ఐక్యవేదిక అధ్యక్షులు ఐవి సుబ్బారావు , మార్కాపురం మున్సిపల్ కమిషనర్ డివి నారాయణరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రజల సమస్యలు సావధానంగా ఆలకించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజలు ముఖ్యంగా పెన్షన్లు, సైడ్ డ్రైన్స్, సిసి రోడ్లు తదితర అవసరాలను గౌరవ శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ చర్చా వేదికలో మాట్లాడుతూ కొన్నిచోట్ల వార్డుల్లో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్, పెన్షన్లు మంజూరు సమస్యలు ఉన్నాయని త్వరలోనే వీటన్నిటికీ పరిష్కారం చూపుతామని అన్నారు. మార్కాపురం పట్టణంలోని చెరువు కట్టను ట్యాంక్ బండ్ చేయటానికి గౌరవ ముఖ్యమంత్రి ప్రతిపాదనలు ఇచ్చామని త్వరలోనే అవి కార్యరూపం దాలుస్తాయని అన్నారు. అలాగే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి త్రాగునీరు సాగునీరుకు ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు. భవిష్యత్తులో మార్కాపురం పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# వరంగల్ జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకులో 10 కోట్లకు పైగా డిపాజిట్





**త్రిచక్ర సహాయ సహకార సంఘం నాయకులకు ఘన సన్మానం**

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 11**

వరంగల్ లోని వరంగల్ డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లో సహకార రంగానికి గర్వకారణమైన ఒక విశేష ఘటన చోటు చేసుకుంది. త్రిచక్ర సహాయ సహకార సంఘం సభ్యుల ఐక్యత, నిబద్ధత, నాయకత్వం వల్ల అతి తక్కువ సమయంలోనే 10 కోట్ల రూపాయలకు పైగా డిపాజిట్ చేయడం గమనార్హంగా నిలిచింది. ఇది సహకార సంఘాల పట్ల ప్రజల నమ్మకం ఎంత బలంగా ఉందో స్పష్టంగా చూపిస్తోంది. ఈ విశేష విజయాన్ని పురస్కరించుకొని త్రిచక్ర సహాయ సహకార సంఘం నాయకత్వాన్ని బ్యాంకు యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఈసాంపల్లి సంజీవ , ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్ రెడ్డి , కోశాధికారి చీకట్ల కుమార్ లను ఘనంగా సన్మానించారు. బ్యాంకు అధికారులు మాట్లాడుతూ, సహకార వ్యవస్థలో సభ్యుల ఐక్యత, నాయకత్వం, పారదర్శకత ఉంటే ఎంతటి విజయాలు సాధించవచ్చో ఈ సంఘటన స్పష్టంగా చూపిస్తోందని పేర్కొన్నారు. అతి తక్కువ సమయంలోనే 10 కోట్లకు పైగా డిపాజిట్ చేయడం ఒక గొప్ప విజయమని, ఇది సహకార రంగానికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.త్రిచక్ర సహాయ సహకార సంఘం నాయకులు మాట్లాడుతూ, ఈ విజయానికి ప్రధాన కారణం సభ్యుల విశ్వాసం మరియు వారి సహకారమేనని అన్నారు. సంఘం సభ్యుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమం తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సంకల్పబద్ధంగా పనిచేస్తామని తెలిపారు. సహకార సంఘాల ద్వారా చిన్న చిన్న పొదుపులు కూడబెట్టి పెద్ద స్థాయిలో ఆర్థిక బలం సాధించవచ్చని వారు పేర్కొన్నారు.అలాగే సహకార సంఘాల ద్వారా సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సభ్యుల ఆర్థిక స్థితి మెరుగుపడటానికి ఈ సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఈ విజయంతో మరింత మంది సభ్యులు సహకార రంగంపై విశ్వాసం పెంచుకుని పొదుపు చేయడానికి ముందుకు వస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉన్నతాధికారులు, సంఘ సభ్యులు, సహకార రంగానికి చెందిన ప్రముఖులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని త్రిచక్ర సహాయ సహకార సంఘం నాయకత్వాన్ని అభినందించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మరియు అతిథులు సంఘం భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ ఘటన సహకార రంగంలో ఐక్యత, నిబద్ధత, సమన్వయం ఉంటే ఎంతటి విజయాలు సాధించవచ్చో చూపించిన ఒక గొప్ప ఉదాహరణగా నిలిచింది.

# ములుగు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కౌన్సిలర్లు



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 11**

ములుగు జిల్లాలోని మున్సిపల్ కౌన్సిలర్లు బుధవారం జిల్లా పోలీసు అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ ఆయనను శాలువాతో సన్మానించి స్వీట్లు అందజేశారు.ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారళమ్మ జాతర నిర్వహణలో పోలీసు శాఖ చేసిన ఏర్పాట్లను కౌన్సిలర్లు ప్రత్యేకంగా అభినందించారు. జాతర సందర్భంగా రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు, భారీగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేయడం, శాంతియుతంగా దర్శనాలు జరిగేలా సమర్థవంతంగా నిర్వహించడం పోలీసు శాఖ కృషికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు ములుగు పట్టణంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ సమస్యలు, ప్రజలకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన అంశాలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ ఎప్పుడూ అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు. మహిళా కౌన్సిలర్ల సేవలను ఎస్పీ అభినందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని సూచించారు. ప్రజలతో సమన్వయం కలిగి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గంద్రకోట వాణి కుమార్, బైకాని సునీత ఓదెలు, రేసోజు పద్మ వేణుగోపాలచారి, బైకాని అనూష సాగర్, కోయిల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగి, పోలీసు శాఖ మరియు ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని కౌన్సిలర్లు ఆకాంక్షించారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**వంశీ రెడ్డి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**







**ములుగు జిల్లా బ్యూరో, మార్చి 11,**

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వంశి రెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.బుధవారం ములుగు జిల్లా బండారుపల్లి గురుకుల పాఠశాల లో వంశి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, నోట్ బుక్స్, మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిగాహాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన వంశి రెడ్డి ఫౌండేషన్ అభినందిస్తూ,విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు చక్కగా రాయాలని,క్రమశిక్షణ కలిగి ఉండాలని,మీ ముందు భవిష్యత్ కు 10 వ తరగతి మొదటి మెట్టు అని ఇపుడు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి చెడు వ్యసనాలకులోనుకాకూడదని వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాన్నిగుర్తుంచుకోవాలని ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నారని, తల్లి దండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని గుర్తు చేశారు. క్రమశిక్షణను అలవర్చు కంటే తప్పకుండా విజయం సాధించవచ్చని తెలిపారు. 20-25 ఏళ్ల వరకు క్రమశిక్షణతో ఉంటే, మిగిలిన జీవితమంతా ప్రశాంతంగా తల్లిదండ్రులతో గడపవచ్చని వివరించారు. ప్రతిరోజూ లక్ష్యాన్ని గుర్తు చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం జిల్లాలో మరిన్ని వసతులు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ములుగు మండల విద్యాధికారి వజ్జ తిరుపతి, వంశీ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి ఆస్నాల శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు , ప్రజా ప్రతినిధులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాండ్ర పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**కల్వకుర్తి మార్చి 11 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:**



కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులే ఉపాధ్యాయులై తమ బోధనతో ఆకట్టుకున్నారు. ఈ స్వయం పాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా ఆప్షా ఫాతిమా, ఎంఈఓ గా అస్లత్, డీఈవోగా ఉజ్మ, మరియు 15 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. బోధనా అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి సమాజంలో చాలా గౌరవప్రదమైనదని, కట్టే స్వభావం వడ్రంగికి, మట్టి స్వభావం కుమ్మరికి, వివిధ పనిముట్ల స్వభావం పనివారికి తెలిసినట్టుగానే.. పిల్లల మానసిక స్వభావం, వారి లోపల దాగివున్న శక్తిని, ఆసక్తిని, ఉత్సుకతను బయటకి తీసి, సమాజానికి ఉత్తమ పౌరులుగా తయారు చేయడం ఉపాధ్యాయులకు అరుదైన గౌరవం దక్కుతుందన్నారు. అనంతరం సపరిపాలన దినోత్సవం లో పాల్గొన్న వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత, సి తిరుపతమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు .

# త్వరలో ప్రపంచ స్థాయిలో కొల్లాపూర్ కు గుర్తింపు

**కొల్లాపూర్ హైవే నిర్మాణం హైవే సుధాకర్ రావు పుణ్యమే**

**సోమశిల కేబుల్ బ్రిడ్జికి లైన్ క్లియర్**

**త్వరలో పనులు ప్రారంభం**

**చివరి దశకు చేరుకున్న 167 కె జాతీయ రహదారి**

**నిర్మాణం భారీగా భూముల ధరలు**

**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్**

**మార్చి 11 (పల్లె వెలుగు) :**





త్వరలో ప్రపంచ స్థాయిలో కొల్లాపూర్ ప్రాంతం ప్రత్యేక స్థానం గుర్తింపు పొందే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఒకనాటి మాట కోన్ పుస్తె కొల్లాపూర్ నేడు ప్రపంచ దేశాలు పర్యాటకులు కొల్లాపూర్ ప్రాంతానికి త్వరలోనే సందర్శించే ఒక గొప్ప రోడ్ల భవనాల శాఖ జాతీయ స్థాయి పథకం కొల్లాపూర్ ప్రాంతంలో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు కేంద్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి నితిన్ గట్కారి తో పాటు మరికొంతమంది కేంద్ర రాష్ట్ర బిజెపి నాయకులతో ఒప్పించి మెప్పించి ఈ ప్రాంతంలో 167 వ జాతీయ రహదారి నిర్మాణానికి కంకణం కట్టుకొని అలుపెరుగని కృషి చేసి ఈ ప్రాంతంలో 167 కె జాతీయ రహదారిని సాధించుకున్న కొల్లాపూర్ అసెంబ్లీ బిజెపి పార్టీ నాయకుడు అసెంబ్లీ ఇన్చార్జి మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు ఈ ప్రాంతంలో కాకుండా జాతీయస్థాయి రాష్ట్రస్థాయిలో బిజెపి పార్టీలో హైవే సుధాకర్ రావు గా పేరు పొందడం విశేషం హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వయా నాగర్ కర్నూల్, కొల్లాపూర్ మీదుగా పక్కనే ఉన్న పోరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా నంద్యాల కర్వేన నిర్మిస్తున్న ఈ జాతీయ రహదారి మంజూరు కోసం శక్తిని యుక్తిని బిజెపి పార్టీలో తన పలుకుబడిని చూపించి జాతీయస్థాయి నాయకులను ఒప్పించి ఈ ప్రాంత ప్రజలు ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్న జాతీయ రహదారి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేస్తూ అవసరమైన నిధులు కేటాయించడంలో బిజెపి కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్చార్జి హైవే సుధాకర్ రావు కృషిని ఈ ప్రాంత ప్రజలు మర్చిపోలేక పోతున్నారు. ఈ ప్రాంతంలో గత పాలకులు పాలక ప్రభుత్వాలు పరిపాలించిన కొల్లాపూర్ అన్ని రంగాలలో వెనుకబడిపోయిన సందర్భంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయ రహదారి నిర్మాణం చేపట్టడం వల్ల ఈ ప్రాంతం సస్యశ్యామలం కావడమే కాక ఈ ప్రాంతంలో వ్యవసాయ భూములు ఇండ్లు ప్లాట్లు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 3000 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని అందులో తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ రహదారి నిర్మాణానికి 1200 కోట్ల రూపాయలు సోమశిల సిద్దేశ్వరం కృష్ణా నదిపై నిర్మిస్తున్న సస్పెన్షన్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి 1100 కోట్ల రూపాయలు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జాతీయ రహదారి నిర్మాణానికి మరో 700 కోట్ల రూపాయలు చొప్పున బిజెపి ప్రభుత్వం మంజూరు చేసిందని ఈ నిధులతో ఇప్పటికే 167 వ జాతీయ రహదారి పనులు 90% పూర్తి కావడం జరిగిందని కొన్నిచోట్ల మిగిలిపోయిన పనులు కూడా వేగవంతంగా చేస్తున్నారని బిజెపి కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు అన్నారు. ఈ జాతీయ రహదారి నిర్మాణం త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తుందని మరో రెండు నెలలలో సోమశిల సిద్దేశ్వరం కృష్ణ నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని రకాల అనుమతులు లభించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఆలస్యం కావడానికి అటవీ శాఖ అనుమతులు లేకపోవడం వల్ల జాప్యం జరిగిందని ఇటీవల 60 ఎకరాల అటవీ భూములు బ్రిడ్జి నిర్మాణం కోసం అటవీశాఖ అనుమతి లభించిందని అందువల్లనే జాతీయ రహదారి నిర్మాణం పనులతో పాటు కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతాయని అందులో ఎలాంటి అనుమానం లేదని ఆయన గట్టిగా నొక్కి చెప్పారు. ఇప్పటికే ఈ జాతీయ రహదారి నిర్మాణం పనులు విషయంపై ఎప్పటికప్పుడు తాను కేంద్ర రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ అధికారులతో పాటు అటవీశాఖ అధికారులతో కేంద్ర మంత్రులతో రాష్ట్రంలోని బిజెపి నాయకులతో అనేక విషయాలను చర్చించి పనులలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని సుధాకర్ రావు తెలిపారు. పర్యావరణ అనుమతుల వల్ల టెక్నికల్ సమస్యల వల్ల కొంత ఆలస్యం అయినప్పటికీ ప్రస్తుతం అన్ని సమస్యలు తీరిపోయినట్లు ఆయన చెప్పారు. కొల్లాపూర్ ప్రాంతానికి సమీపంలో సోమశిల సిద్దేశ్వరం కృష్ణ నదిపై నిర్మిస్తున్న ఈ కేబుల్ పెట్టి నిర్మాణం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద కేబుల్ బ్రిడ్జిగా రికార్డు సృష్టిస్తుందని అన్నారు. ఆసియా ఖండంలో అతిపెద్ద మొట్టమొదటి సస్పెన్షన్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణం ఈ ప్రాంతంలో జరగడం ఈ ప్రాంత ప్రజలకు అదృష్టమని అన్నారు. హైదరాబాదు నుంచి తిరుపతి వరకు దాదాపు 60 నుంచి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ఇప్పటికే హైదరాబాద్ నుంచి కొల్లాపూర్ కు వయా కల్వకుర్తి మీదగా రెండు గంటల్లో కొల్లాపూర్ చేరుకుంటున్నామని సుధాకర్ రావు తెలిపారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తి అయ్యిందని త్వరలోనే టెండర్లు పరిశీలించి పనులు ప్రారంభించడం జరుగుతుందని బ్రిడ్జి నిర్మాణం తో పాటు జాతీయ రహదారి పనులలో ఎలాంటి అనుమానం లేదని తొందర్లోనే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు రాకపోకలు కొనసాగే విధంగా ముమ్మరంగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. 167 వ జాతీయ రహదారి తో పాటు కేబుల్ బ్రిడ్జి పనులు అయిన వెంటనే కొల్లాపూర్ ప్రాంతం ప్రపంచం స్థాయిలో మారుమోగుతూ ప్రత్యేక గుర్తింపు పొందడమే కాక ప్రపంచ స్థాయి పర్యాటకులు ఈ ప్రాంతాన్ని పర్యటించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే సోమశిల కృష్ణ నది మీదుగా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నీటి అలలపై లాంచ్ ద్వారా పర్యాటకులు ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంతాన్ని పరిపాలించిన నాయకుల వల్లనే కొల్లాపూర్ అన్ని రంగాలలో వెనుకబడిపోయిన సంగతి ఆయన గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం కృషి వల్ల కొల్లాపూర్ నియోజకవర్గంతో పాటు నాగర్ కర్నూల్, కల్వకుర్తి, నియోజకవర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఐశ్వర్యాలతో ఆనందోత్సవాలతో ఉన్న సంగతి ఆయన గుర్తు చేశారు. అతి తొందరలోనే ఊహించని అభివృద్ధి జరగడం ఖాయమని కూడా ఆయన అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి కృషి చేసిన కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి తో పాటు రాష్ట్ర బిజెపి పార్టీ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. కొల్లాపూర్ నియోజక వర్గంలో జాతీయ రహదారి తో పాటు బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టడానికి కృషిచేసిన బిజెపి నాయకుడు ఎల్లేని సుధాకర్ రావు తోపాటు బిజెపి రాష్ట్ర నాయకులు బండి సంజయ్ కుమార్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు బిజెపి పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణకు బిజెపి వనపర్తి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, బిజెపి నాయకులు కేతూరి బుడ్డన్న, కొల్లాపూర్ బిజెపి నాయకుడు కేతూరి నారాయణ, కోడేరు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కాటమోని లింగం గౌడ్ పలువురు అభినందనలు తెలిపారు.

# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

**మహిళలు అన్ని రంగాల్లో ముందంజ**

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**





**మహబూబాబాద్, మార్చి 11**

మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థానిక, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యవస్థను విస్తరించడంతో పాటు మహిళలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటూ, తల్లులు, శిశువుల ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు. నిజమైన మహిళా సాధికారత ఇంటి నుంచే ప్రారంభమవుతుందన్నారు. పాఠశాలలో బాలికలను ప్రశ్నలు అడగడానికి, పోటీపడడానికి, నాయకత్వం వహించడానికి ప్రోత్సహించినప్పుడు అది ప్రారంభమవుతుందని, అలాగే సమాజంలో మహిళల భద్రత కేవలం వారి సమస్యగా మాత్రమే కాకుండా అందరి బాధ్యతగా భావించినప్పుడు అది నిజంగా ఆచరణలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా టీఎన్జీవో అధ్యక్షులు శ్రీనివాస్, డి.పి.ఆర్.ఓ రాజేంద్రప్రసాద్, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత పాల్గొన్నారు. ఐసిడిఎస్ సీడీపీఓలు, సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, సఖి సిబ్బంది, ఇతర జిల్లా కార్యాలయ సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమాన్ని మొదలుపెట్టిందే 'పీపుల్స్‌వార్'

**కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు ఆశన్న**

**స్వగ్రామంలో ఆత్మీయ పలకరింపు**

**వందలాదిగా తరలివచ్చిన ప్రజలు**

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 11**

తెలంగాణ సాయుధ పోరాట వారసత్వంగా మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని మొదలుపెట్టింది పీపుల్స్‌వార్ పార్టీనేనని, వరంగల్ డిక్లరేషన్‌తో మొదలుపెట్టి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లగా రాష్ట్రవ్యాప్తంగా మరికొందరు ముందుకు వచ్చారని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న పేర్కొన్నారు. వెంకటాపూర్ మండలంలోని ఆయన పుట్టిన గ్రామం నర్సింగాపూర్‌లో ఎర్రబెల్లి గోపాలరావు ఇంటి వద్ద బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాలుగున్నర దశాబ్దాల తర్వాత స్వగ్రామం వచ్చిన ఆయన బాల్యమిత్రులు, బంధువులు, గ్రామస్తులను ఆత్మీయంగా పలకరించారు. ఆయనను చూసేందుకు వందలాదిగా ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆశన్న మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలు ఉన్న నర్సింగాపూర్‌లో మళ్లీ అడుగుపెట్టడం ఊహించనటువంటిదని అన్నారు. రాంపూర్ నేపథ్యంలో గత సంఘటనలతోపాటు తండ్రి భిక్షపతిరావు నేర్పించిన అక్షరజ్ఞానం, ఆయన ప్రశ్నించే తత్వం తనకు వచ్చాయన్నారు. సత్తన్నను నక్సలైట్లు చంపడం తనకు గుర్తుందన్నారు. ప్రశ్నించిన తమ తండ్రిని పోస్టర్లు వేసి శిక్షిస్తామన్నారని, తర్వాత అంతిరెడ్డి నాయకత్వంలో పొరపాటును గుర్తించినట్లు తెలిపారు. అమ్మమ్మ గ్రామం రాంపూర్‌లోని భూస్వాములు, అగ్రకుల వాతావరణం చూసిన తనకు ఆర్ఎస్ఎస్ నేపథ్యం, పల్లెలోని పూరి గుడిసెలు ఎండాకాలంలో కాలిపోవడం వంటి సంఘటనలు సమాజంలోని సమస్యలు ఆలోచింపచేశాయన్నారు. అప్పుడే రాడికల్ విద్యార్థి సంఘం ఉండేదని, ఆర్ఎసి మెస్ వర్కర్స్ వాళ్లతో పరిచయాలు ఉండేవని, చెన్నారెడ్డి ప్రభుత్వం తీవ్ర నిర్బంధం చేయడం వంటి సంఘటనల నుంచి ఉద్యమంలోకి వెళ్లి మార్పు కోసం శక్తి మేరకు పాటుపడ్డట్లు చెప్పారు. చాలామంది రానున్న రోజుల్లో పార్టీలలో చేరడం గురించి ఆలోచిస్తున్నారని, పరిస్థితిని బట్టి ప్రజలను చైతన్యం చేస్తూ మార్పు కోసం పనిచేస్తానని అన్నారు. నర్సింగాపూర్‌లో సర్పంచ్ ఎన్నిక జరిగిన విధానం గురించి మాట్లాడారు. నేటి యువత సంఘటితంగా ఆలోచించి అనుకున్నది సాధించాలన్నారు. సమాజ మార్పు కోసం అందరికీ మంచి జరిగేందుకు ప్రజలందరితో కలిసి ముందుకు వెళతానన్నారు. ఆయన వెంట లొంగిపోయిన సభ్యులు వెంకటేష్, పద్మ, రనిత, వేణు, భాస్కర్, శ్యామ్, పవన్, వికాస్‌లు ఉన్నారు. కార్యక్రమంలో జల వనరుల సంస్థ మాజీ చైర్మన్ వీరమల్ల ప్రకాష్ రావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఎర్రబెల్లి గోపాల్‌రావు, గ్రామ పెద్దలు సూర్యనేని మురళీధర్ రావు, తౌట్ రెడ్డి మల్లారెడ్డి, భాస్కరరావు, ఎర్రబెల్లి సుధాకర్ రావు, గొర్రె ఓదెలు, అల్లం ఓదెలు యాదవ్, కొమురయ్య, రేపాల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్







**మహబూబాబాద్, మార్చి 11**

బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుండి జూన్ 12 వరకు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా గత రెండు మూడు రోజుల నుండి జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో ఫైళ్ల క్లియరెన్స్, సానిటేషన్, కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ తమ పర్యటనలో భాగంగా మున్సిపల్ కార్యాలయ పరిసరాలను పరిశీలించి ఫైళ్లను వెంటనే క్లియరెన్స్ చేయాలని, అనవసరమైన స్క్రాప్ ను వెంటనే ఖండం చేయాలని సూచించారు. సుమారు గంటన్నరకు పైగా కార్యాలయంలో ఆమె తనిఖీలు నిర్వహించి స్వయంగా ఫైళ్లను పరిశీలించారు. వివిధ పనుల దరఖాస్తుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క వివరాలను ఆన్ లైన్ నమోదు చేయాలని, వారి సమస్యలను సావధానంగా పరిశీలించి వారికి తగిన విధంగా పరిష్కారం చూపాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో అంతర్గత ఫైళ్ల క్లియరెన్స్, అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని, నగర పరిధిలో ఉన్నటువంటి కాలనీలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని, సానిటేషన్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలు, ప్రాంతాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహశీల్దార్ రాజేశ్వరరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com